




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు, ఎంపీలు -న్యూఢిల్లీ,జూలై 4 (వార్తాప్రభ) :


సంపుటి : 23 | సంచిక : 111 | ది.5-7-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలి..

- హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌ను పునరుద్ధరించాలి..
- తెలంగాణకు 25 లక్షల ఇళ్లు మంజూరు చేయండి..
- రక్షణ శాఖ భూముల 2,450 ఎకరాలు కేటాయించండి.
- విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను నెరవేర్చాలి..
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి





**ఢిల్లీ,జూలై 4 (వార్తాప్రభ) :** సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, ప్రస్తుతం వేలంలో పెట్టిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను వేలం జాబితా నుంచి తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ (ఎస్‌సీసీఎల్)లో తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 41 శాతం వాటాలున్నట్లు ప్రధానమంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. గనులు, ఖనిజాభివృద్ధి నియంత్రణ చట్టంలోని (ఎంఎండీఆర్) సెక్షన్ 11ఏ/17 (ఏ) (2) ప్రకారం వేలం జాబితా నుంచి శ్రావణపల్లి గనిని తొలగించాలని, అదే సెక్షన్ ప్రకారం గోదావరి లోయ బొగ్గు నిల్వల క్షేత్రం పరిధిలోని కోయగూడెం, సత్తుపల్లి బ్లాక్ 3 గనులనూ సింగరేణికే కేటాయించాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాల అవసరాలు తీర్చేందుకు ఈ గనుల కేటాయింపు కీలకమైనందున, సింగరేణికే వాటిని కేటాయించాలని ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో గురువారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. బొగ్గు గనుల కేటాయింపు, ఐటీఐఆర్ పునరుద్ధరణ, రక్షణ భూముల కేటాయింపు, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాలపై ప్రధానమంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. ప్రధానమంత్రి నివాసానికి మధ్యాహ్నం 12.30 గంటలకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుమారు గంటసేపు రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధానమంత్రితో చర్చించారు. ప్రధానమంత్రితో ముఖ్యమంత్రి భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. 2010 సంవత్సరంలో నాటి యూపీఏ ప్రభుత్వం హైదరాబాద్, బెంగళూరు నగరాలకు సమాచార సాంకేతిక పెట్టుబడుల ప్రాంతం (ఐటీఐఆర్) మంజూరు చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఐటీ రంగంలో నూతన కంపెనీలు, డెవలపర్లను ప్రోత్సహించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం 3 క్లస్టర్లలో అందుకు అవసరమైన భూమిని గుర్తించిందన్నారు. 2014 తర్వాత ఐటీఐఆర్ ముందుకు సాగలేదని, హైదరాబాద్‌కు ఐటీఐఆర్ పునరుద్ధరించాలని పీఎంను సీఎం కోరారు.

**కోచ్ ఫ్యాక్టరీ... ఐఐఎం....** ప్రతి రాష్ట్రంలో ఒక ఐఐఎం స్థాపించాలని కేంద్ర ప్రభుత్వం విధాన నిర్ణయంగా తీసుకున్నా ఇప్పటివరకు తెలంగాణకు ఐఐఎం మంజూరు కాలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. వెంటనే హైదరాబాద్‌లో ఐఐఎం మంజూరు చేయాలని, ఇందుకోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో సరిపడా భూమి అందుబాటులో ఉందని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీలో కాకుండా మరెక్కడైనా ఐఐఎం ఏర్పాటు చేస్తామన్నా ప్రత్యామ్నాయంగా భూ కేటాయింపునకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణలో కొత్తగా ఏర్పడిన అన్ని జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రానికి 24 నవోదయ విద్యాలయాలు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర పునర్విభజన సమయంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయాన్ని ప్రధానమంత్రి మోదీకి ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కోచ్ తయారీ కేంద్రానికి బదులు కాజీపేటలో పీరియాడికల్ ఓవరోలింగ్ వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు 2023 జులైలో రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించిందని తెలిపారు. దేశంలోని ఇతర ప్రాంతాలకు కోచ్ ఫ్యాక్టరీలు మంజూరు చేసిన రైల్వే శాఖ కాజీపేటలో మాత్రం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని ప్రకటించడం సరికాదన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్ లో తెలంగాణను చేర్చాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్‌లో సెమీకండక్టర్ ఫ్యాబ్స్‌ను నెలకొల్పేందుకు పలు కంపెనీలు ఆసక్తి కనపర్చుతున్నట్లు మోదీకి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఆయా కంపెనీల ప్రతిపాదనలు ప్రస్తుతం ఇండియా సెమీకండక్టర్ మిషన్ సమీక్షలో ఉన్నందున, ఇండియా సెమీకండక్టర్ మిషన్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు కల్పించాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

**తెలంగాణకు ఇళ్లు కేటాయించండి...** ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ తొలి దశలో తెలంగాణ రాష్ట్రానికి తక్కువ ఇళ్లు మంజూరయ్యాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకరించండి

- ప్రధాని మోదీ తో సహా పలువుల కేంద్ర మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నిధులతో పాటు పలు అభివృద్ధి అంశాలపై వినతి





**న్యూఢిల్లీ,జూలై 4 (వార్తాప్రభ) :** దేశ రాజధాని ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన కొనసాగుతోంది. ఈ మధ్యా హ్నం ఆయన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో సమావేశమయ్యారు. అంతకు ముందు, ప్రధాని నరేంద్ర మోదీతోనూ, కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతోనూ చంద్రబాబు భేటీ అయ్యారు. ప్రధాని మోదీతో సుమారు అరగంట పాటు చర్చలు జరిపారు. ఏపీకి ఆర్థికసాయం, ఇతర అంశాలపై ప్రధానికి వివరించారు. మరో కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ను కూడా చంద్రబాబు కలిశారు. కాగా, ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబును టీడీపీ ఎంపీలు కలిశారు. ఈ సందర్భంగా విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడును చంద్రబాబు అభినందించారు. ఇటీవల పార్లమెంటులో ప్రమాణస్వీకారానికి అప్పలనాయుడు సైకిల్ పై వెళ్లడం తెలిసిందే. అప్పలనాయుడు పార్లమెంటుకు సైకిల్ పై వచ్చిన విషయాన్ని చంద్రబాబుకు ఇతర ఎంపీలు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. నితిన్ గడ్కరీతో సమావేశం ముగించుకుని బయటికి వచ్చిన చంద్రబాబుకు వారు ఈ విషయం చెప్పడంతో... ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడును పిలిపించిన చంద్రబాబు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. సమయానికి తగినట్టుగా వ్యవహరించారంటూ చంద్రబాబు కొనియాడారు.

**సీఎం చంద్రబాబుతో సమావేశంపై అప్ డేట్ ఇచ్చిన కేంద్ర మంత్రి గడ్కరీ ..**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా నేడు కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. చంద్రబాబుతో భేటీపై నితిన్ గడ్కరీ సోషల్ మీడియా వేదికగా అప్ డేట్ ఇచ్చారు. 'ఢిల్లీలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనూ, ఉన్నతాధికారులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్ లో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారుల పనుల పురోగతిపై సమీక్షించాను' అని గడ్కరీ వెల్లడించారు. ఇదే విషయాన్ని చంద్రబాబు కూడా ఎక్స్ ద్వారా వెల్లడించారు. ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి జాతీయ రహదారుల ప్రాజెక్టులపై చర్చించాను అని తెలిపారు. అందరం కలిసి సమష్టిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళతామన్న నమ్మకం నాకుంది అంటూ చంద్రబాబు కేంద్రమంత్రి గడ్కరీ ట్వీట్ ను రీపోస్ట్ చేశారు.కాగా, గడ్కరీతో సమావేశంలో చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కూడా పాల్గొన్నారు.

# సమాజ క్షేమాన్ని ఆకాంక్షిస్తూ సూర్యారాధన ఆచరిస్తున్న పవన్ కళ్యాణ్



**విజయవాడ,జూలై 4 (వార్తాప్రభ) :** విజ్ఞానాభివృద్ధికీ, సుఖ సంతోషాలకు, క్షేమానికీ ప్రత్యక్ష భగవానుడైన శ్రీ సూర్య భగవానుడిని ఆరాధించడం భారతీయ సంస్కృతిలో భాగం. ఆరోగ్యానికి సూర్యారాధన ఎంతో అవసరమని చెబుతూ 'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్' అనే సూక్తిని ఆయుర్వేద నిపుణులు ప్రస్తావిస్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమాజ క్షేమాన్ని, దేశ సౌభాగ్యాన్ని ఆకాంక్షిస్తూ సూర్యారాధాన ఆచరిస్తున్నారు. మంగళగి రిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పూజాదికాలు నిర్వహించారు. పవ న్ కళ్యాణ్ ప్రస్తుతం వారాహి ఏకాదశ దిన దీక్షలో ఉన్నారు. ఇందులో భాగంగా సూర్యారాధన చేశారు. దీక్షాబద్ధులైన శ్రీ పవన్ కళ్యాణ్ ఆదిత్య యంత్రం ఎదుట ఆశీనులై వేద పండితులు మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యక్ష భగవానుడిని ఆరాధించారు. వేద మంత్రోక్త సూర్య నమస్కార ప్రకరణంగావించారు. పవన్ కళ్యాణ్ నిత్యం సూర్య నమస్కారాలు చేసేవారు. వెన్ను సంబంధిత ఇబ్బందితో కొద్ది కాలంగా సూర్య నమస్కారాలు చేయడం సాధ్యం కావడంలేదు. అందుకు ప్రతిగా సూర్య నమస్కారాలకు సంబంధించి మంత్రసహిత ఆరాధనను నిర్వర్తించారు.

**ఆదివారం సూర్యారాధనతో పనులకు శ్రీకారం..భారతీయ సంస్కృతిలో భాగం..** వారాహి ఏకాదశ దిన దీక్షలో భాగంగా చేపట్టిన సూర్యారాధన సందర్భంగా వేద పండితులు బ్రహ్మశ్రీ కోసిగంటి సుధీర్ శర్మ, హరనాథ శర్మ, వేణుగోపాల శర్మ ఈ ఆరాధన విశిష్టతను పవన్ కళ్యాణ్ కి వివరించారు. "సమాజ వికాసం, సౌభాగ్యం ఆకాంక్షిస్తూ సూర్యారాధన చేయాలి. మన ప్రజల జీవన విధానంలో భాగమే సూర్య నమస్కారాలు. మన పురాణేతిహాసాల్లో సూర్యారాధన ప్రస్తావన ఉంది. వనవాసంలో ధర్మరాజు ప్రత్యక్ష భగవానుడిని ప్రార్థించి అక్షయ పాత్ర పొందారు అని మహా భారతం చెబుతోంది. శ్రీ మహా విష్ణువు సూర్యభగవానుడి నుంచి చక్రాయుధాన్ని పొందాడు. ఆరోగ్యానికి సైతం సూర్యారాధన మేలు చేస్తుంది. బ్రిటిష్ పాలకుల ప్రభావంతో ఆదివారం అంటే సెలవు దినంగా మారిపోయింది. కానీ మన సంస్కృతిలో ఆదివారానికి విశిష్టత ఉంది. రవి వారం అని పిలిచే ఆ రోజు సూర్యుడిని ఆరాధించి పనులకు శ్రీకారం చుట్టేవారు. అందుకే ఆదివారాన్ని కృషి వారం అని కూడా అనవచ్చని వేద పండితులు తెలిపారు. వారాహి దీక్ష, సూర్యారాధనలు బ్రహ్మశ్రీ కోసిగంటి సుధీర్ శర్మ, హరనాథ శర్మ, వేణుగోపాల శర్మల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఈ పూజల గురించి వివరిస్తూ "ఆర్ష ధర్మంపట్ల, సనాతన సంస్కృతిపట్ల అత్యంత గౌరవం, శ్రద్ధ పవన్ కళ్యాణ్ లో ఉన్నాయి. మహర్షిప్రోక్తమైన మంత్ర విధానంతో పూజాదికాలు నియమనిష్ఠలతో సాగుతున్నాయి. సకల వర్గాల ప్రజల మేలును ఆయన ఆకాంక్షించారని వివరించారు.

# భూములను ఆక్రమణల నుంచి పరిరక్షించుకోవాలి - మంత్రి శ్రీధర్ బాబు




**వరంగల్,జూలై 4 (వార్తాప్రభ) :** తెలంగాణా పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ భూములను ఆక్రమణల నుంచి పరిరక్షించుకోవాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. సంస్థ భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని స్వాధీనం చేసుకోవాలని సూచించారు. పరిశ్రమల పేరుతో భూములు పొంది తర్వాత వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న వారిని గుర్తించి అపరాధ రుసం వసూలు చేయాలని అన్నారు. జిల్లాల వారిగా సంస్థకున్న ఖాళీ భూములను కాపాడేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ కార్యాలయాన్ని గురువారం నాడు మంత్రి ఆకస్మిక తనిఖీ చేసారు. కార్యాలయంలో సిబ్బంది పనిచేసేందుకు సరైన కుర్చీలు కూడా లేకపోవడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేసారు. నెల రోజుల వ్యవధిలో ఆఫీసును ఆధునీకరించి కనీస సౌకర్యాలు కల్పించాలని జోనల్ మేనేజర్ స్వామిని ఆదేశించారు. వరంగల్ జిల్లాలో పరిశ్రమలకు రాయితీ ధరపై కేటాయించిన రాంపూర్, మడికొండ పారిశ్రామిక వాడల్లో వాణిజ్య కార్యకలాపాలు జరుగుతుండడం పట్ల శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేసారు. తక్షణం సర్వే చేసి కమర్షియల్ వినియోగినానికి మార్చిన భూములను గుర్తించాలని ఆదేశించారు. కేటాయింపులు పొందిన వారి నుంచి నిబంధనల ప్రకారం రోడ్ల వెడల్పును బట్టి 20%, 50% పెనాల్టీని వసూలు చేయాలని సూచించారు.

**అన్ని జిల్లాల్లో ఐటీ పార్కులు..** సాఫ్ట్ వేర్ పరిశ్రమలన్నీ హైదరాబాద్ లోనే కేంద్రీకృతం కాకుండా జిల్లాలకు తరలివెళ్తే భవనాలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని శ్రీధర్ బాబు వెల్లడించారు. హన్మకొండలోని కాకతీయ సాఫ్ట్ వేర్ టెక్నాలజి పార్క్ ను ఆయన సందర్శించారు. ప్రస్తుతం అందులో ఆరు సాఫ్ట్ వేర్ కంపెనీలు పనిచేస్తున్నాయని, మరో రెండు నెలల్లో 8 సంస్థలు కార్యకలాపాలు సాగించేందుకు సంప్రదింపులు జరుపుతున్నాయని ఆయన వెల్లడించారు. ఐటీ పార్క్ లో 64 సీట్ల ప్లగ్ అండ్ ప్లే సౌకర్యం ఉండగా సగం సీట్లను సాఫ్ట్ వేర్, యానిమేషన్ సంస్థలు లీజుకు తీసుకున్నట్టు తెలిపారు. ఎన్ ఆర్ ఐలు, ప్రధాన ఐటీ కంపెనీలు జిల్లాల్లో ప్రాంతీయ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో ఐటీ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు. దీని వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు తో పాటు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కూడా తనిఖీల్లో పాల్గొన్నారు...

# పరిశ్రమల అనుసంధానంతో ఉపాధి అవకాశాలను మెరుగుపర్చండి

- విదేశాల్లో ఉద్యోగావకాశాలకు కేరళ విధానాలను అధ్యయనం చేయండి
- స్కిల్ డెవలప్ మెంట్ అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష



**వెలగపూడి,జూలై 4 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు పరిశ్రమలతో కలిసి పనిచేయాలని మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. స్కిల్ డెవలప్ మెంట్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ గురు వారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ఐటిఐ, పాలిటెక్నిక్ కాలేజీల ను పరిశ్రమలతో అనుసంధానించి ఉపాధి అవకాశాలను మెరుగుపర్చే ందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రతి ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీని స్థానికంగా ఉన్న దేశీయ, విదేశీ కంపెనీల తో కలిసి నైపుణ్యాలను పెంచేందుకు ప్రణాళికలు తయారుచేయాలని సూచించారు. ఇందులో భాగంగా అమరావతిలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ (న్యాక్) సెంటర్, మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయలరీ ట్రైనింగ్ సెంటర్ నెలకొల్పేందుకు సర్వే నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు విభాగాల వారీగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఇందుకు ప్రతి అధికారి చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. విదేశాల్లో ఉపాధి కల్పనపై కేరళ అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షలో స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ట్రైనింగ్ సెక్రటరీ సౌరభ్ గౌర్, స్కిల్ డెవలప్ మెంట్ ఎండీ రాజబాబు, ఎంప్లాయ్ మెంట్ అండ్ ట్రైనింగ్ డైరక్టర్ నవ్య, సీడ్ యాప్ సీఈవో శ్రీనివాసులు, న్యాక్ ఏడీజీ దినేష్, ఓమ్ క్యాప్ జీఎం క్రాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు ఎత్తేయాలి

- జర్నలిస్టులపై దాడులు చేసిన కేసుల్లో దోషులను శిక్షించాలి
- డీజీపీకి ఏపీయూడబ్ల్యూజే బృందం వినతి
- సానుకూలంగా స్పందించిన డీజీపీ

**అమరావతి, జూలై 4 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో గత ఐదేళ్లుగా జర్నలిస్టులపై నమోదైన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమల రావును కోరింది. అలాగే జర్నలిస్టుల పైన, పత్రికా కార్యాలయాలపైన జరిగిన దాడుల కేసుల్లో నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరారు. గురు వారం సాయంత్రం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ ల ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం డీజీపీని తన ఛాంబర్ లో కలిసింది. ఈ సందర్భంగా డీజీపీ ని శాలువా కప్పి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం అక్రమ కేసులు వ్యవహారానికి సంబంధించి వినతి పత్రం అందజేశారు. కర్నూలులో ఈనాడు కార్యాలయం పైన, అనంతపురం జిల్లాలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పైన, తిరుపతిలో జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్ల పైన దాడితో పాటు రాష్ట్రంలో అనేక చోట్ల జర్నలిస్టుల పైన దాడులు చేసిన వాటికి సంబంధించిన కేసుల్లో ఇంతవరకు ఎలాంటి పురోగతి లేకపోవడం చాలా బాధాకరమని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆ కేసుల్లో దోషులను వెంటనే అరెస్టు చేసి శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జర్నలిస్టుల పైన రాష్ట్రవ్యాప్తంగా అనేక అక్రమ కేసులు నమోదైన విషయాన్ని కూడా ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. విజయనగరంలో నలుగురు జర్నలిస్టులపై సమాచార శాఖ అధికారుల తప్పుడు ఫిర్యాదు మేరకు సిఐడి అక్రమంగా కేసు నమోదు చేసిందని, ఈ కేసును వెంటనే ఎత్తివేయాలని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. సత్య సాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల, తిరుపతి, ప్రకాశం, కృష్ణ, పల్నాడు, మన్యం తదితర జిల్లాల్లో జర్నలిస్టులపై నమోదైన అక్రమ కేసుల విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అక్రమ కేసులు అన్నిటిని అవసరమైతే పునర్విచారణ జరిపించి ఎత్తివేయాలని కోరారు. ఏపీయూడబ్ల్యూజే ప్రతి నిధుల బృందం చెప్పిన విషయాలను శ్రద్ధగా విన్న డీజీపీ రాష్ట్రవ్యాప్త ంగా అనేక వర్గాల పైన కూడా తప్పుడు కేసులు నమోదైన విషయాలు తన దృష్టికి తీసుకువస్తున్నారని, జర్నలిస్టులపై నమోదైన కేసులను ప్రత్యేక చొరవ తీసుకొని తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. డీజీపీని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు, విజయవాడ అర్బన్ యూనిట్ అధ్యక్షులు చావా రవి, ఐజేయూ జాతీయ సభ్యులు షేక్ బాబు, విజయ వాడ యూనిట్ నాయకులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు

- ముందుకొచ్చిన అబుదాబి ఎంఎఫ్2 సంస్థ -వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్




**గుంటూరు,జూలై 4 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అపారమైన అవకాశాలు, వనరులు ఉన్నాయని అబుదాబికి చెందిన ఎంఎఫ్2 సంస్థ ప్రతినిధులకు వివరించామని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మంగళగిరి ఎపిఐఐసి టవర్స్ లోని వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ ప్రతినిధులతో గురువారం సమావేశమైన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశమున్న రంగాలపై జినోమిక్స్, పర్యావరణ మెడ్ టెక్, బయోటెక్ విభాగాల్లో అపారమైన అనుభవమున్న ఎంఎఫ్2 సంస్థతో ప్రాథమికంగా చర్చించామన్నారు. వ్యాపారపరంగా, సేవా పరంగా ఏపీలో ఉన్న అవకాశాల్ని సంస్థ ప్రతినిధులకు వివరించామన్నారు. ఏపీలో బల్క్ డ్రగ్ పార్క్ మొదటి స్థానంలో ఉన్నవిషయాన్ని, అలాగే సుమారు 170 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఎపి మెడ్ టెక్ జోన్, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 3 ఎకనమిక్ జోన్లలో పెట్టుబడులు పెట్టేందుకు మెండుగా ఉన్న అవకాశాలపైనా వారితో చర్చించామన్నారు. అమరావతి ప్రాంతంలో హెల్త్ సిటీలో గానీ, ఎంపిక చేసిన 9 మునిసిపాలిటీల్లో హెల్త్ హబ్ లలో కూడా పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముందని మంత్రి సత్యకుమార్ చెప్పారు. ఆసుపత్రుల నిర్మాణాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఉత్సాహాన్ని కనబర్చడమే కాకుండా ప్రజల జీవన ప్రమాణాల్ని మెరుగుపర్చే సరికొత్త టెక్నాలజీ అయిన జీనోమ్ సీక్వెన్సీ గురించి ఈ సందర్భంగా ప్రస్తావనకొచ్చిందన్నారు.

## వార్తాప్రభ - పంచాంగం

**శుక్రవారము 5-7-2024**

1946 క్రోధి

శ్రీ క్రోధి నామ సంవత్సరం

ఉత్తరాయణం

జ్యేష్ఠ మాసం

కృష్ణ పక్షము, గ్రీష్మ ఋతువు

**శుక్రవారము, జూలై 5, 2024**

రాహుకాలం - 10:42 నుండి 12:21 వరకు

యమగండం - 15:38 నుండి 17:16 వరకు

అమృత ఘడియలు - 18:01 నుండి 19:38 వరకు

దుర్ముహూర్తం - 08:14 నుండి 09:06 వరకు

తిథి - అమావాస్య 04:26, జూలై 06 వరకు

నక్షత్రం - ఆరుద్ర 04:06 వరకు




వార్తాప్రభ
తెలుగు దినపత్రిక

జూలై 1 నుంచి శుభారంభం

క్లాసిఫైడ్స్

రోజుకు రూ.300/- మాత్రమే

మినిమం 1X6 నెలకు : రూ.1999/-

మరిన్ని వివరాలకు :

9347993188, 9666568661

- అమ్మకం
- అద్దెకు
- కంప్యూటర్
- ఫర్నీచర్స్
- స్థలం
- ఆటోమొబైల్స్
- కావలెను
- సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు మీ దినచర్యలో కొన్ని మార్పులు తీసుకురావాలి. ఉద్యోగులు కార్యాలయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ప్రభుత్వం, ఏదైనా వ్యవస్థ నుండి మీ ధైర్యాన్ని కోల్పోయే కొన్ని మార్పులు ఉండొచ్చు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు కార్యాలయంలో కొంత నిరుత్సాహంగా ఉంటారు. అయితే మీరు ఆ నిరాశను అధిగమించడానికి చాలా కష్టపడాల్సి ఉంటుంది. మీరు ఎల్లప్పుడూ ఇతరుల నుండి ఏదైనా పొందాలని కోరుకుంటారు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. మీ శత్రువులు బలంగా ఉంటారు. వారు మీ పనికి ఆటంకం కలిగించొచ్చు లేదా కొన్ని ఊహాగానాల కారణంగా మీరు మీ లక్ష్యానికి దూరంగా ఉండొచ్చు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు వ్యాపారం విషయంలో అనేక అవకాశాలొస్తాయి. దీంతో మీకు మంచి పురోగతి లభిస్తుంది. ఈ కారణంగా మీ ఆర్థిక పరిస్థితి గురించి తక్కువ ఆందోళన చెందుతారు.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఉద్యోగం, వ్యాపారంలో ఉన్నతాధికారుల నుండి మద్దతు పొందుతారు. ఇది మీలో కొత్త శక్తిని నింపుతుంది. మీ మధురమైన ప్రవర్తన కారణంగా, ఈరోజు మీ వ్యాపారం చుట్టూ ఉన్న వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మారుస్తారు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు పనికి సంబంధించి పరిస్థితులు ప్రతికూలంగా ఉంటాయి. మీ కుటుంబంలో కొనసాగుతున్న ఆస్తి విభజనను మీరు అంగీకరించాల్సి ఉంటుంది. ఇది మీ హృదయాన్ని గాయపరుస్తుంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పనికి సంబంధించిన విషయాల్లో కష్టపడాల్సి ఉంటుంది. మీ పనులను ఇతరులకు వదిలేయకూడదు. ఎందుకంటే ప్రజలు దానిని సద్వినియోగం చేసుకోవచ్చు. మీరు ఈరోజు సాయంత్రం మీ కుటుంబంతో గడుపుతారు.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు వ్యాపారం గురించి కొంత ఆందోళన చెందుతారు. ఎందుకంటే మీరు ఒకదాని తర్వాత ఒకటి నష్టాలను ఎదుర్కొంటారు. మీ పనులను పూర్తి చేయడంలో కొంత జాప్యాన్ని ఎదుర్కొంటారు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ముఖ్యమైన పనుల గురించి చర్చిస్తారు. మీరు చాలా ఆనందంగా ఉంటారు. మీరు భవిష్యత్తులో మంచి సమయాన్ని గడపడం ప్రారంభిస్తారు. ఆర్థిక పరంగా మీరు కొన్ని శుభవార్తలు వింటారు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా గందరగోళంగా ఉంటుంది. ఒకవైపు మీ జీవిత భాగస్వామికి బహుమతిని కొనాలనే తొందరలో ఉంటారు. మరోవైపు మీరు పనిలో మరింత పని ఒత్తిడికి గురవుతారు.

**కుంభ రాశి వారి ఫలితాలు..** రాశి వారు ఈరోజు స్నేహితులతో వ్యాపారం గురించి చర్చించొచ్చు. వారి సలహా మీ వ్యాపారానికి ప్రయోజనకరంగా ఉంటుంది. ఈరోజు మీరు కొంత బలహీనంగా ఉంటారు. కాబట్టి మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు వ్యాపారం గురించి తీవ్రమైన ఆలోచనలతో కనిపిస్తారు. మీరు చాలా కాలంగా వ్యాపారంపై శ్రద్ధ చూపకపోవడం వల్ల సమస్యలు ఎదురవ్వొచ్చు. ఈరోజు మీరు వాటిని అర్థం చేసుకుంటారు.



CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825

Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) INTER in 6 Months (APOSS) (NIOS)

ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)

Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

సాయి
కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సద్గురు స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి & రీహెబిలిటేషన్
B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)
B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M
రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493
www.saiedugroup.com



ప్రొ॥బి.రాంబాబు సెల్ 991228666 9010033294
శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రియల్ ఎస్టేట్
ఇన్సూరెన్స్ ఏజెంట్
LIC
వసంత పంచమి శుభాకాంక్షలు Maha Shivratri
ఇల్లు, స్థలాలు, పొలాలు
అమ్మదలచిన, కొనదలచినచో మరియు
మీ జీవిత భద్రత కోసం లైఫ్/హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు సంప్రదించండి

ఎం.బి. పెయింట్స్
MALLAIAH BROTHERS 60
హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలీగూడ, హైదరాబాద్-500 012.
తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట
విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్
మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టంబర్స్, సిమెంట్ ప్రీమియర్, వాల్ పుట్టి, వార్నిష్, పియు, అల్యూమినియం పెయింట్స్, కెపిఎఫ్ గ్రే ఎన్‌సి తిన్నర్, బీరువా ఫర్నిచర్‌లకు వేయు కలర్స్, హ్యామర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్‌లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.

రసాయనాలతో పండించిన ఆహారం ప్రమాదం, మరి రసాయనాలతో తయారు చేసిన మందులు ప్రమాదం కాదా? సేంద్రీయ ఆహారం, హోమియో వైద్య చికిత్స మాత్రమే మీకు సురక్షితం.
Dr. SULOCHANA EMERGENCY
HOMOEO HOSPITAL'S
కర్నూలు - నందాల - ఆళ్లగడ్డ అపాయింట్ కొరకు
79013 - 38981
అన్ని రకాల ఎమర్జన్సీ కేసులు, దీర్ఘ కాలిక జబ్బులు చూడబడును.



SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRIORS
cere Kajaria, MYK LATICRETE ADHEVISES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements
ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G., M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047


## కలెక్టరుగా బాధ్యతలు చేపట్టిన రావిలాల మహేష్ కుమార్



**అమలాపురం,జూలై 4 (వార్తాప్రభ) :** నూతనంగా ఏర్పడిన డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రెండవ నూతన కలెక్టరుగా రావిలాల మహేష్ కుమార్ గురు వారం ఉదయం 11:30 గంటలకు స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టరు ఛాంబర్ నందు జిల్లా కలెక్టరుగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. నుపూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి జి.కేశవర్ధన్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాలు అధికారి కె.లక్ష్మీ నారాయణ కలెక్టరేట్లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.


## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ

లావణ్య టింబర్ & ఫర్నీచర్ వర్క్స్
మా వద్ద అన్నిరకముల టేకు మరియు మారుజాతి కలప లభించును.



యల్.బి.యస్. రోడ్డు, ఆంధ్రాబ్యాంక్ దగ్గర, సీతారామపురం, విజయవాడ.


## ఘనంగా రంగా జయంతి



**అమలాపురం,జూలై 4 (వార్తాప్రభ) :** కాపు నేత వంగవీటి మోహన రంగా 74వ జయంతి సందర్భంగా అమలాపురంలో వివిధ పార్టీల నేతలంతా కలసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక నల్ల వంతెన వద్ద ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. పార్టీలకు అతీతంగా నేతలంతా జోహార్ మోహన్ రంగా అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంటెద్దు బాబి, కుడుపూడి శ్రీను, యార్లగడ్డ రవీంద్ర, పేరి శర్మ, జనసేన నాయకులు నల్లా అజయ్, నల్లా సంజయ్, కోటిపల్లి బాపన్న, కల్వకొలను చిన్నా వైఎస్సార్ సీపీ నాయకులు జక్కంపూడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి 77వ జయంతి వేడుకలు




**కాకినాడ, జూలై 4 (వార్తాప్రభ) :** దివంగత కాపు ఉద్యమ నేత వంగవీటి మోహన రంగారావు 77వ జయంతి వేడుకలను కాకినాడలో ఘనంగా నిర్వహించారు. గురువారం కాకినాడ శారదాంబ గుడి పక్కన ఉన్న దివంగత రంగా విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కార్యక్రమానికి హాజరైన కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)లు హాజరయ్యారు. రంగా నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి వారు మాట్లాడుతూ నాడు వంగవీటి రంగా పేద ప్రజలకు అండగా నిలిచారని చెప్పారు. ఆయన నిరంతరం ప్రజలకు ఏదో చేయాలనే తపనతో ఉండేవారన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కొండబాబు, నానాజీలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాపు జేఏసీ రాష్ట్ర నాయకుడు వాసిరెడ్డి ఏసుదాసు, టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు సంగిశెట్టి అశోక్, ఇమ్మిడిశెట్టి వెంకటరమణ, జగన్, పసుపులేటి వెంకటేశ్వరరావు, దుగ్గన బాబ్జి, సత్తిబాబు, శ్రీను, బాబి, మాస్టారు, జొన్నాడ వెంకటరమణ, రామదేవు సీతయ్య దొర, బున్నీ, శేషు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొండబాబును మర్యాద పూర్వకంగా కలిసిన జీజీహెచ్ సూపరింటెండెంట్



**కాకినాడ,జూలై 4 (వార్తాప్రభ) :** కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబును గురువారం జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో కాకినాడ ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎస్.లావణ్య కుమారి, అడిషనల్ సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డా.అనిత లు మర్యాదపూర్వకంగా కలిసి ఆస్పత్రి అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా ఆసుపత్రి అత్యవసర విభాగంలో పడకల సంఖ్యను పెంచాలని, అలాగే వెంటిలేటర్ల వినియోగం విరిగా పెరిగిన నేపథ్యంలో వాటి ఏర్పాటు, పెరుగుతున్న రోగులకు తగిన విధంగా సేవలు అండించెందుకు ఎంఎన్ ఓల సంఖ్య లేని కారణంగా వాటిని కూడా భర్తీ చేయాల్సిన అవసరం, ట్రామా కేర్ వార్డు ఎక్విప్ మెంట్,కేతల్యాబ్ అవసరతపై సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి వివరించగా దానికి ఎమ్మెల్యే కొండబాబు సానుకూలంగా స్పందించినట్లుఆమె వివరించారు.జిజి హెచ్ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఇన్స్ట్రక్టర్ సువర్ణ రాజు తదితరులు ఉన్నారు.

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ వంగవీటి రంగా జయంతి వేడుకలు




**కాకినాడ,జూలై 4 (వార్తాప్రభ) :** స్వర్గీయ వంగవీటి రంగా 77వ జయంతి, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఎన్టీఆర్,స్వర్గీయ వంగవీటి రంగా,అల్లూరి సీతారామరాజు చిత్రపటాలకు పూలమాలలు వేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,లోకేష్, టీడీ జనార్దన్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆశీస్సులతో ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి సాయిరాం వర్మ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పు మురళీకృష్ణ, కాకినాడ ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సత్య ప్రసాద్, కాకినాడ నగర బిజెపి నాయకుడు వనిమిశెట్టి సుబ్బారావు, ఫౌండేషన్ ముమ్మిడివరం అధ్యక్షుడు అంగాని శేషగిరి వర్మ తదితరులు ఘన నివాళులర్పించారు. అనంతరం నగర ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సత్యప్రసాద్, మల్లాడి జయ బాబు ఏర్పర్చిన భోజనాలను అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజ్ ద్వారా 777వ రోజు పేదలకు భోజన వసతి కల్పించారు. అదేవిధంగా ఎన్టీఆర్ జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు కాలసాని లక్ష్మణ సాయి ఎన్టీఆర్ జిల్లా ఫౌండేషన్ కార్యదర్శి ఆడెపు కృష్ణ బాబు ఏర్పర్చిన 5 కేజీలు బియ్యం బస్తాలు,పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ రంగా పేదలకు ఎల్లప్పుడూ న్యాయం చేయడానికి ముందుండేవారని గుర్తు చేశారు. అల్లూరి ఎప్పటికీ చిరస్మరణీయుడన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పులి పద్మ కుమారి,మండపాక వీర వెంకట సత్యనారాయణ,మండపాక సాయిరాం,అడపా జగదీష్, ఫిరోజ్, పెమ్మాడి ఆది,పండు ఆటో యూనియన్ సభ్యులు కార్యకర్తలు వంగవీటి రంగా అభిమానులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షను రద్దు చేయాలని దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఎమ్మిగనూరు,జూలై 4 (వార్తాప్రభ) :** నీట్ పరీక్షను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోరాటం చేయాలి నీట్ పరీక్షను రద్దు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ ఎమ్మిగనూరు పట్టణంలో విజయవంతం అవడం జరిగింది అనంతరం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నుండి వైయస్సార్ సర్కిల్ వరకు ర్యాలీ వెళ్లి వైఎస్ఆర్ సర్కిల్ ధర్నా ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర పి.డి. ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి విజయ్,ఏఐఎస్ఏ తాలూకా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నిట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలలో ఒక్కొక్క విద్యార్థి నుండి 30 లక్షల రూపాయలు వసూలు చేసి పేపర్ లీకేజ్ చేశామని బహిరంగంగా చెప్తా ఉన్న కేంద్ర ప్రభుత్వం వారిపైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా చేస్తున్నారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలు నీట్ పరీక్షను రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మాణ ప్రవేశపెట్టారు కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిట్ పరీక్ష పైన ఏమాత్రం కూడా మాట్లాడడం లేదు తక్షణమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నీట్ పరీక్ష రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం పైన పోరాటం చేయాలని తెలిపారు. నీట్ పరీక్షను నిర్వహించిన ఎన్ టి ఏ సంస్థను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ రాజీనామా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య విద్యతో వ్యాపారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని పేద మధ్య బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేటువంటి పద్ధతులలో పేపర్ లీకేజీలు చేస్తున్న ఆ పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేస్తూ నీట్ పరీక్ష నిర్వహించిన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు రంగస్వామి, రామకృష్ణ,హుస్సేన్, రాజు, వీర ప్రతాప్, ఇమ్రాన్,అబ్దుల్ ఖాదర్, సమీర్, దస్తగిరి,శంకర్, రామ్,రవి, సురేష్,తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూర్ మున్సిపాలిటీని సుందరి కరిస్తా

■ పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ జులై 4 (వార్తా ప్రభ)** మున్సిపల్ కార్యాలయంలో గురువారం సాధారణ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి చైర్మన్ రామచంద్రయ్య అధ్యక్షతన ముఖ్యఅతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ సురూర్ పట్టణాన్ని సుందరీకరిస్తానని ఆమె అన్నారు. వార్డ్ ల వారిగా అభివృద్ధి పనులపై కూడా పాలకమండలితో చర్చించారు. ఇప్పటికే వార్డులలో 62 కోట్లతో పనులు ప్రారంభమయ్యాయని మున్సిపాలిటీ నిధులను ప్రజలకు అవసరమయ్యే రీతిలో ఖర్చు అయ్యేవిధంగా ప్రతి ఒక్క కౌన్సిలర్ కృషి చేయాలన్నారు. సిబ్బంది కూడా తక్కువగా ఉండటం వల్ల శానిటేషన్ సిబ్బందిని పెంచుటకు గవర్నమెంట్ కు సిఫార్సు చేస్తానన్నారు. రానున్న రోజుల్లో తొర్రూర్ ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రోజు రోజుకు తొర్రూరు పట్టణం అభివృద్ధి చేయుటకు మాస్టర్ ప్లాన్ రెడీ చేయుటకు టౌన్ ప్లానింగ్ అధికారిని ఆదేశించినారు, మున్సిపాలిటీల్లో అధికారుల కొరత ఉన్నందున గవర్నమెంట్ కు సిఫారసు చెసి రెగ్యులర్ అధికారులను నియమించుటకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ రంజిత్. కౌన్సిలర్లు భూసాని రాము. తునం రోజా. తూర్పాటి సంగీత రవి. పేర్ల యమునా జంపా. దారావత్ సునీతజైసింగ్. నరుకుటి గజానంద్. దొంగరి రేవతి శంకర్. కర్నె నాగజ్యోతి నాగరాజు. కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందరికి అందుబాటులో ఉండేది బస్తీ ప్రాథమిక చికిత్స కేంద్రం - సురేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్,జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సూరారం కాలనీ,రాజీవ్ గృహకల్ప లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సురేష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా చికత్స కు వెళ్లిన వారిని చికిత్స కేంద్రంలో సౌకర్యాల గురించి అడిగి తెలుసు కున్నారు. డాక్టర్లు చేస్తున్న కృషి సేవ చాలా గొప్పదని, దేవుని తర్వాత నమ్మేది ఒక డాక్టర్ ను మాత్రమే అని సురేష్ రెడ్డి అన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందిచలానే ఉద్యేశం తో బస్తీ దవఖానలను గత తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, రాజీవ్ గృహ కల్ప అధ్యక్షులు శివాజీ, వెంకట్ రెడ్డి, కృష్ణ రెడ్డి స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్దే లక్ష్యం

**-డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,**

**మరిన్ని నిధులను తీసుకువచ్చి డివిజన్ తో పాటు కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తా.. - ఉపమేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్**



**జవహర్ నగర్,జూలై,04:(వార్తా ప్రభ)**8వ డివిజన్ లో ఉన్న ఉన్న అన్ని కాలనీలను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్తానని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ లోని సంతోష్ నగర్ కాలనీ లో కాలనీవాసుల సొంత నిధులతో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సహకారంతో 5 లక్షల యు జి డి నిధులతో 130 మీటర్ల భూగర్భ డ్రైనేజీ పనులను డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ డివిజన్ లోని సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తానని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో డివిజన్ కు మరిన్ని నిధులు తీసుకువచ్చి డివిజన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ నాయకులు రంగ శ్రీమన్నారాయణ, బాలు, రాజు, దయాకర్ నర్సింలు, డివిజన్ మహిళలు భారతి, రజిత, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన కురుమ సంఘం నాయకులు,



**కీసర,నాగారం,జూలై,04:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని రైతుల కోసం వారు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ భవిష్యత్తు తరాలు కూడా వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, వివిధ పార్టీ నాయకులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంకు విశిష్ట స్పందన!!

■ అమ్మ పేరుతో ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం ■ కందుల సంధ్యారాణి, రామగుండం బిజెపి నేత



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 4 (వార్తాప్రభ ప్రతినిధి)**మోదీ "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంకు విశిష్ట స్పందన రావడం శుభ పరిణామం అని సంతోషం వ్యక్తం చేశారు రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి. ఈ మేరకు గురువారం 48వ డివిజన్ పరిధిలో "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ..... అమ్మ పేరుతో ఒక చెట్టు" "ఏక్ పేడ్ మా కే నామ్" అనే ప్రచారాన్ని మనమందరం పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ చిన్న చర్య వాతావరణ మార్పులతో పోరాడటానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి మరియు మన పరిసరాలను పచ్చగా మార్చడానికి సహాయపడుతుంది అని తెలిపారు. ఈ ప్రచారానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, సామాజిక మాధ్యమాల్లో తమ చెట్లను, మొక్కలను నాటే విశేషాలను పంచుకోవడం ద్వారా పెద్ద ఉద్యమంగా మార్చాలని ఆమె కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారుల ముఖాల్లో నవ్వులు పూయించిన సేవ!!

■ పరిమళించిన రైల్వే స్టేషన్ మాస్టర్ హృదయ స్పందన ■ అంగన్వాడి కేంద్రం పిల్లలకు కుర్చీలు అందజేత ■ కన్నూరి సతీష్ కుమార్, 20వ డివిజన్ కార్పొరేటర్




**పెద్దపల్లి/ రామగుండం: జులై 4 (వార్తాప్రభ ప్రతినిధి)**చిన్నారుల ముఖాల్లో నవ్వులు పూయించినది ఒక సేవ. వర్షాకాలం సమయంలో బడి గంటలు మ్రోగిన వేళ పరిమళించిన రైల్వే స్టేషన్ మాస్టర్ పొద్దుటూరి వేణుగోపాల్ హృదయ స్పందనకు కార్పొరేటరుతో సహా డివిజన్ ప్రజలు, అంగన్వాడీ కేంద్ర నిర్వాహకులు పరవశించిపోయారు. 20వ డివిజన్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో విద్యను అభ్యసిస్తున్న చిన్నారుల కోసం స్టేషన్ మాస్టర్ దంపతులు వేణుగోపాల్ వినోద, కుమారుడు సంకీర్తరెడ్డి జన్మదినం సందర్భంగా కుర్చీలను స్థానిక కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వారి సేవను ప్రశంసించారు. సమాజ శ్రేయస్సు కోసం ఆలోచన చేసే వారు చరిత్రలో నిలిచిపోతారని కితాబు ఇచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీదేవి, కుమారస్వామి, మోసం సదా తదితరులు పాల్గొన్నారు.

# ఆగష్టు 15 లోగా రెండు లక్షల రుణమాఫీ -మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి

## హాజరైన ఎంపీ చామల,ఎమ్మెల్యే బీర్లా




**యాదాద్రి: జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి )**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి రాష్ట్ర రోడ్డు భవనాల,సినిమాటోగ్రఫీ శాఖలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు.కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహానికి,తెలంగాణ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య,స్వామి వివేకానందన వర్ధంతి,విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జన్మదినం పురస్కరించుకొని వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎంపిపి, జడ్పిటిసి,ఎంపిటిసి,సర్పంచులు ప్రజాప్రతినిధులుగా బాగా పనిచేశారని సభ్యులను అభినందించారు.జిల్లా అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఆలేరు బైపాస్ పనులు 40 కోట్లతో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ పదవి ప్రజల కోసమని,ప్రజల కోసం మనమంతా పనిచేయాలని,ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా అండగా వుండాలని అన్నారు.యాదగిరిగుట్ట సంబంధించి ఆటోల సమస్యలను




పరిష్కరించి ఆటోలను గుట్ట పైకి అనుమతించి ఆటో డ్రైవర్లకు జీవన భృతి కల్పించడం జరిగిందని,యాదగిరిగుట్టలో షాపులు పోయినవారికి,భూములు ఇచ్చిన వారికి న్యాయం చేయడం జరుగుతుందని,యాదగిరిగుట్ట క్షేత్రాన్ని ఇంకా అభివృద్ధి చేసి ప్రజలకు,వ్యాపారులకు సౌకర్యాలు కల్పిస్తామని,త్వరలోనే ముఖ్యమంత్రి ని ఆహ్వానించి యాదగిరిగుట్ట క్షేత్ర అభివృద్ధి పనులను సమీక్షించనున్నట్లు తెలిపారు.భువనగిరి,ఆలేరు నియోజక వర్గాలకు సంబంధించి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు సరఫంగా గురించి నిన్ననే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, సెప్టెంబరు చివరి లోగా 210 కోట్లతో ప్రతి గ్రామానికి గోదావరి నీళ్లను మిషన్ భగీరథ ద్వారా అందిస్తామని తెలిపారు.రాబోయే రెండు సంవత్సరాలలో బస్వాపూర్ పూర్తి చేస్తామని,టెండర్లను పిలవబోతున్నట్లు తెలిపారు.రైతాంగానికి మేలు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని,రాష్ట్ర ముఖ్యమంత్రి క్యాబినెట్ సమావేశంలో చెప్పిన విధంగా ఎన్ని ఆటంకాలు వచ్చినా ఆగష్టు 15 లోగా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు.త్రాగునీటి,మురికి కాలువలు సంబంధించి ఏ సమస్య వచ్చినా నాకు గానీ, ప్రజాప్రతినిధులకు గానీ మెసేజీలు పంపినా అధికారుల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..గత ఐదు సంవత్సరాలుగా పార్టీలకతీతంగా ప్రజలకు ప్రభుత్వానికి స్థానిక సంస్థల ప్రతినిధులు వారధిగా పనిచేశారని,జిల్లా మంత్రి నేతృత్వంలో అందరి భాగస్వామ్యంతో ఇంకా అభివృద్ధి పనులు చేసుకుందామని అన్నారు.భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పదవీ కాలం పూర్తి చేసుకొన్న ప్రజా ప్రతినిధులందరికీ వారి పదవీ కాలంలో అనేక అభివృద్ధి పనులు చేశారని తెలియచేస్తూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీశైలం,జడ్పిటిసి అనూరాధ, ఎంపిటిసిలు,ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి చేసిన త్యాగాల ఫలితమే మన స్వతంత్ర భారతదేశం - సురేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూలై 4 (వార్తాప్రభ)** : సుభాష్ నగర్ డివిజన్ అల్లూరి సీతా రాజు నగర్ లో శ్రీ అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి మాట్లాడుతూ అల్లూరి చేసిన కృషి, త్యాగల ఫలితమే మన స్వతంత్ర భారతదేశం అని అన్నారు. అల్లూరి సీతారామ రాజు ప్రముఖ భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడని, బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ముఖ్యమైన పాత్ర పోషించాడని. జూలై 4, 1897న భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లాలో జన్మించిన. అల్లూరి సీతారామ రాజు 20వ శతాబ్దం ప్రారంభంలో "రంపా తిరుగుబాటు" లేదా "రంపా తిరుగుబాటు" అని కూడా పిలువబడే రంప తిరుగుబాటుకు నాయకత్వం వహించడంలో ప్రసిద్ధి చెందారని తెలిపారు. అనంతరం క్షత్రియ సేవా సమితి జాయింట్ సెక్రటరీ ప్రదీప్ వర్మ మరణం మనకి తీరని లోటు అని అయన చేసిన సేవలు స్మరించుకుంటూ 2 నిముషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమానికి నర్సింహా రావు, భిక్షపతి, గణేష్, సంతోష్, శ్రీకంత్, మనోజ్ వర్మ, సూరిబాబు, దుర్గారావు, వెంకట్ రెడ్డి, నరేందర్ రెడ్డి,గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.

# వివేకానందుడి స్ఫూర్తితో యువత దేశం పట్ల ప్రేమ పెంపొందించుకోవాలి

## -కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,జూలై 4 (వార్తాప్రభ):**వివేకానందుడి బోధనలను అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ దేశం పట్ల ప్రేమను పెంచుకోవాలని బిజెపి నేత, గౌతమీనగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. వివేకానందుడి 122 వ వర్ధంతి సందర్భంగా కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాటాడుతూ%ౌ%వివేకానంద ఆశయాలకు అనుగుణంగా యువత సిద్ధం కావాలని, మత్తు,మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు .మన దేశ యువత ప్రపంచంతో పోటీపడుతున్నారని మన ఆర్థిక వ్యవస్థకు భవిష్యత్తు ఆశాకిరణాలని కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నూనె సురేందర్,ప్రధాన కార్యదర్శి బాదం సాయిబాబు, అశోక్ కుమార్,రామస్వామి, నర్సింహ,భవానీ,స్వాతి, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ రూపదేవి కి ఏం.ఎల్.ఏ.గాంధీ ఘన నివాళి



**శేరిలింగంపల్లి,జూలై 4 (వార్తాప్రభ):**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి స్వర్గీయ రూపదేవి అనారోగ్య సమస్యలతో ఇటీవల మరణించిన సంగతి విదితమే,అల్వాల్ లోని ఎమ్మెల్యే సత్యం నివాసంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రూప దేవి మరణం చాలా బాధాకరం అని,ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నా,వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను అని,వారికి ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుడు చల్లా శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# "తెలంగాణ కళావేదిక అడ్డగూడూరు మండల" అధ్యక్షునిగా డప్పు మల్లేష్



**అడ్డగూడూరు: జూలై 4 (వార్త ప్రభ )**తెలంగాణ కళావేదిక తుంగతుర్తి నియోజకవర్గం నుండి అడ్డగూడూరు మండల అధ్యక్షునిగా అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన (డబ్బు) మల్లేష్ ను రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీవ్ నియమిస్తున్నట్లు ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. అనంతరం డప్పు మల్లేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో తెలంగాణ కళా వేదిక అడ్డగూడూరు మండల అధ్యక్షుడిగా నియమించిన తెలంగాణ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మహిళా జనరల్ సెక్రెటరీ స్వాతి, సూర్యాపేట మహిళా అధ్యక్షురాలు జూలూరి మమత, తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు వేముల నాగరాజు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు కందూరు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ భాణము అల్లూరి సీతారామరాజు కు ఘన నివాళి

**విజయవాడ, జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణ పురం నందు బ్రిటిషర్ల గుండెల్లోకి దూసుకుపోయిన విప్లవ బాణం అల్లూరి సీతారామరాజు 127వ, జయంతి సందర్భంగా గురువారం గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడమైనది. తదుపరి గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ అల్లూరి వారి జన్మ దిన విశేషాలు గురించి వివరించడమైనది. భారత స్వాతంత్ర్యం కోసంపోరాడిన యోధుడు మన్యం వీరుడు, అగ్గి పిడుగు మన్యం ప్రజల హక్కులకోసం స్వతంత్రం కోసం పోరాడి 27 ఏళ్ళ వయసులో నే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతని, బ్రిటిష్ వారి కంటి మీద కునుకు లేకుండా చేసేసాడన్నారు. తెల్లవారి గుండెల్లో నిదురిచిన వాడు నిదురించిన పౌరుషాన్ని రగిలించిన వాడన్నారు. అంతే కాకుండా గ్రాండించిన మగటిమిగల మొనగాడు తెల్ల దొరల అదిలించిన తెలుగు బిడ్డడు అని కొనియాడారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పాఠకులకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది , గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొనడమమైనది.



# ఎడిటోరియల్

## సింహం సింగిల్ అంటే కుదరదా ?

వైసీపీ బేస్ రూట్ చెదిరిపోయింది అని అంటున్నారు. ఆ పార్టీని అట్టిపెట్టుకొని ఉండే బలమైన రెడ్లు రెడ్ సిగ్నల్ చూపిస్తున్నారు అలాగే ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలు కాంగ్రెస్ వైపు మెల్లగా మొగ్గు చూపిస్తున్నారు. వైసీపీ మోడీ అనుకూలతతో ఉండడం కూడా వికటించేలా ఉంది. ఈ మొత్తం పరిణామాలను చూస్తే వైసీపీ మూల ధనం లాంటి ఓటు బ్యాంక్ దెబ్బ తినిపోయింది అని అంటున్నారు. మొన్నటి ఎన్నికల్లో వచ్చిన 40 శాతం ఓటింగ్ అనేది శాశ్వతం కాదని అంటున్నారు. అధికారంలో ఉంటూ ఎన్నికల్లో పోరాడింది కాబట్టి ఆ బిగ్ ఫిగర్ వచ్చిందని అంటున్నారు. దానికి తెలంగాణాలోని బీఆర్ఎస్ ని ఉదాహరణగా చూపిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉంటూ ఎన్నికలకు వెళ్తే 37 శాతం ఓటు షేర్ దక్కింది. అదే ప్రతిపక్షంలో ఉంటూ ఎంపీ ఎన్నికల్లో పోటీ చేస్తే కేవలం 17 శాతమే ఓట్ షేర్ దక్కింది. అంటే ఓడిన పార్టీలో నేతలు ఉండరు, అభిమానులు కనిపించరు, ఇక జనాల ఆలోచనలు మారుతాయి. అధికారంలో ఉన్న పార్టీలు వీటిని అడ్వాంటేజ్ గా తీసుకుంటాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో జగన్ పార్టీ ఇక మీదట తన వ్యూహాలను మార్చాలని అంటున్నారు. సింగిల్ అని చెప్పుకుంటూ ముందుకు పోతే మరిన్ని ఎన్నికల్లో కూడా బొక్క బోర్లా పడడం ఖాయమని అంటున్నారు. ఏపీలో ఎన్డీయే కూటమికి 56 శాతం ఓటు షేర్ ఉంది. వైసీపీకి 40 శాతం ఓటు షేర్ ఉంది అంటే మిగిలిన నాలుగు శాతం కాంగ్రెస్ ఇతర పార్టీలకు ఉంది. దాంతో అధికార కూటమిని ఢీ కొట్టాలన్నా తనకు లభించిన ఓటు షేర్ ని మునిగిపోకుండా కాపాడుకోవాలన్నా జగన్ పొత్తులకు వెళ్లడమే మంచిది అని అంటున్నారు. జాతీయ స్థాయిలో మోడీ ప్రభుత్వం ఉన్నా వ్యతిరేకత కూడా అంతే స్థాయిలో ఉంది. దాంతో యాంటీ మోడీ ప్రభావం అంతకంతకూ పెరిగి అది 2029 నాటికి దేశమంతా పరచుకుంటుందని ఒక విశ్లేషణ ఉంది. ఆ పార్టీతో అధికారంలో ఉన్న వారు పొత్తులు కుదుర్చుకున్న వారు అయిదేళ్ళ పాటు అధికారం అనుభవించిన తరువాత మునిగినా తప్పు లేదు. కానీ విపక్షంలో ఉంటూ మోడీకి వ్యతిరేకంగా సరైన స్టాండ్ తీసుకోకుండా ఉంటే వైసీపీ కూడా మునగడం ఖాయమని అంటున్నారు. జాతీయ స్థాయిలో చూసినా ఏపీలో చూసినా వైసీపీ ఒక రాజకీయ విధానం లేకుండా పోతోంది అని అంటున్నారు. కేంద్రంలో ఏపీలో ఎన్డీయే ఉన్నపుడు దానికి ఎదురు నిలిచి పోరాడాలంటే ఎన్డీయే వ్యతిరేక శక్తులను కలుపుకుని పోవాల్సిన అవసరం ఉంది అని అంటున్నారు.

## ఘనంగా వంగవీటి రంగాకు నివాళులు.




**విజయవాడ, జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ కానూరు పంచాయితీ, కానూరు గ్రామంలో వంగవీటి మోహన్ రంగా జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం కేక్ కటింగ్ చేసి, పేద వర్గాలకు అండగ నిలచిన రంగా చేసిన సేవలను మరొకసారి అందరికీ తెలియజేసి, యువత, నాయకత్వంలో ఉన్నవారు అందరూ వారి బాటలో నడవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పుప్పాల కొండ, సిద్దిరెడ్డి కొండ, జొన్నల లోకేష్ , జొన్నల నాగ మల్లేశ్వర రావు ,గమిడి విజయ్,జొన్నల బ్రహ్మం , గణపబత్తుల కనకయ్య , గమిడి సందీప్ , సిద్ధిరెడ్డి పాండు తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



**గోనెగండ్ల. జూలై 04.(వార్తాప్రభ ప్రతినిధి ) :** నీట్ పరీక్షను రద్దు చేయాలని గురువారం నాడు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కార్యక్రమం గోనెగండ్ల మండలంలో విజయవంతం అవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు మునిస్వామి,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు రంగస్వామి ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ రాజీనామా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య, విద్యతో వ్యాపారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని పేద,మధ్య, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేటువంటి పద్ధతులలో పేపర్ లీకేజీలు చేస్తున్న ఆ పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేస్తూ నీట్ పరీక్ష నిర్వహించిన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు వెంకటేష్, ఓబులేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులు




ఇంటిలోని బాలలు
కాంతులీను భానులు
గగనసీమలో వారు
ముద్దులొలుకు తారలు
గుబాళించు మల్లెలు
లేవు వారికి ఎల్లలు
లేశమైనా ఎరుగరు
ఏమాత్రం కల్లలు
మనసేమో ముత్యము
ఆనందం నిత్యము
సుఖ నివాసం చేయు
బాలల నోట సత్యము
ముఖమేమో అందము
పలుకేమో మధురము
చిన్నారులు మహిలో
ప్రేమకు ప్రతిరూపము

**-గద్వాల సోమన్న**
,9966414580

## కాంగ్రెస్ 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి

**బిజెపి మహిళా మోర్చా నాయకురాలు పులిగోల్ల శ్రీలక్ష్మి.**



**కూకట్ పల్లి, జులై 4 (వార్తాప్రభ):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి పిలుపుమేరకు గురువారం కూకట్ పల్లి ఎమ్మార్వో ఆఫీస్ లో వినతిపత్రం అందించారు నియోజకవర్గ మహిళా మోర్చా నాయకురాళ్లు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, మహిళలకు ఇస్తామన్న మహాలక్ష్మి పథకం అమలు చేయలేదని, విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని ఇవ్వకుండా మోసం చేయడమే కాకుండా ఏ ఒక పతకం అమలుపార్చడం లేదని విమర్శించారు.. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలు పరచాలని లేనియెడల మహిళా మోర్చా ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాళ్లు పులిగొల్ల శ్రీలక్ష్మి,స్రవంతి, జానకి,పలువురు మహిళలు పాల్గొన్నారు.

## 42వ,డివిజనులో ఘనంగా దివంగత వి ఎమ్ రంగా జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి, అణగారిన వర్గాలకి అండగా నిలబడే ఏకైక ప్రజా నాయకులు,దివంగత వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు గురువారం 42 వ,డివిజనులో తెదేపా నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మరువలేని మరిచిపోలేని మరణం లేని పేదల మనిషి దివంగత వంగవీటి మోహన్ రంగా అని పలువురు కొనియాడారు. ఆయన 77వ జయంతి పురస్కరించుకొని 42వ డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు వారు చేసిన సేవలను స్మరించుకుంటూ నేడు ఆయన జయంతి సందర్భంగా డివిజన్ కార్యాలయం లో కేక్ కటింగ్ నిర్వహించి స్థానికులకు రంగా అభిమానులకు స్వీట్లు పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు ముదిగొండ శివ, మైనారిటీ నాయకులు రెహమాన్, పార్లమెంటు మహిళా కార్యదర్శి మువ్వా విజయ, పశ్చిమ టిఎన్టియుసి అధ్యక్షులు ఈరపాని హనుమంతరావు, పశ్చిమ ఐటీడీపీ కోఆర్డినేటర్ కోడిపోయిన స్రవంతి,సీనియర్ నాయకులు గజపతి, వెంకట్రావు, సతీష్, జస్వంత్, సల్మాన్ స్థానిక అభిమానులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని వంగవీటి మోహన్ రంగా చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.

## స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఎందరికో స్ఫూర్తి కలిగించిన అల్లూరి సీతారామరాజు అమరత్వం అజరామరం !

■ కార్పొరేషన్ లో అల్లూరి సీతారామరాజుకి ఘన నివాళులు

**విజయవాడ పశ్చిమ జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ రూమ్ లో గురువారం ఉదయం అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. దేశ స్వాతంత్ర్యం కోసం,



స్వయం పాలన కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టి బ్రిటీష్ పరాయి పాలకులతో పోరాడిన అల్లూరి సీతారామరాజు త్యాగం గొప్పదని, స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఎందరికో స్ఫూర్తి కలిగించిన ఆయన అమరత్వం అజరామరమని అదనపు కమిషనర్ (జనరల్) డాక్టర్ ఏ మహేష్ అన్నారు. తొలుత అదనపు కమిషనర్ (జనరల్) డాక్టర్ ఏ మహేష్ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిస్వార్థ స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోన్నతమైన శక్తి. భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు. మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామారాజు అన్నారు. ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్య పోరాటం కోసం 27 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన గొప్ప వీరుడు అని తెలిపారు. రెండు సంవత్సరాల పాటు బ్రిటిషన్లకు కంటినిండా నిద్రలేకుండా గడగడలాడించిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అన్నారు. నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులుయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్న మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు. ఆంగ్లేయులకు ఎదురు నిలబడి పోరాడి, తెల్ల దొరల తలలు తిరిగేలా చేసిన వీరుల్లో తెలుగు గడ్డ మీద పుట్టిన బిడ్డ అల్లూరి సీతారామరాజు ఒకరన్నారు అడవినైనా తగలబెట్టేందుకు నిప్పు రవ్వ చాలన్నట్లుగా ఒక్కడే సైన్యాన్ని నిర్మించుకుని ఉద్యమ బాట సాగించారని, ఆంగ్లేయుల అరాచకాలకు ఎదురొడ్డి గిరిజన బిడ్డలకు అండగా నిలిచారని చివరికి బ్రిటిష్ వారి చేతికి చిక్కి అమరుడయ్యారన్నారు. నిర్లక్ష్యాన్ని గురైన జాతుల అభ్యున్నతి కోసం మన్య వీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటాన్ని త్యాగాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో అందరికీ మేలు జరిగేలా కృషి చేయాలని అదనపు కమిషనర్ (జనరల్) డాక్టర్ ఏ మహేష్ అన్నారు. ఈ వేడుకలలో చీఫ్ ఇంజనీర్ యం ప్రభాకర్ రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ పి రత్నావళి, సూపరిన్డెంట్ ఎంగినీర్లు రామ్ మోహన్ రావు, నరసింహ మూర్తి, కార్పొరేషన్ సిబ్బంది, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


## 47 వ,డివిజన్ వైసీపీ అధ్యక్షులు కూరాకుల నాగ ఆధ్వర్యంలో ఘనంగా వి ఎమ్ రంగా జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దివంగత మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా 77వ జయంతిని పురస్కరించుకొని స్థానిక 47వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరాకుల నాగ ఆధ్వర్యంలో కొవ్వూరు బిల్డింగ్ వద్ద రంగా కి ఘనంగా నివాళులర్పించారు. తొలుత రంగా చిత్రపటానికి ప్రముఖ పారిశ్రామికవేత్త కాపు ప్రముఖులు చింతలపూడి సత్యనారాయణ పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ బిస్కెట్లు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా కూరాకుల నాగా మాట్లాడుతూ రంగా జయంతి సందర్భంగా కుల మతాలకు,రాజకీయ పార్టీలకు అతీతంగా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కృషి చేసిన వ్యక్తి రంగా ని కొనియాడారు. ఆయన ఆదర్శంగా తీసుకొని రాజకీయ పార్టీలు పేద ప్రజలకు ఉన్నత స్థితికి పాటుపడాలని వారి అడుగుజాడల్లో ప్రతి నాయకుడు నడవాలని రంగా ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 53 వ డివిజన్ కార్పొరేటర్ మహదేవ అప్పాజీ , ఆంధ్రప్రదేశ్ మాజీ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ దేరంగుల రమణ, శ్రీశైలం మాజీ ట్రస్ట్ బోర్డ్ నెంబర్ గురుమంతు మహేష్, ట్రేడ్ యూనియన్ సిటీ అధ్యక్షులు విశ్వనాథ రవి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బోయళ్ళరాజేష్ , నగరాల సంఘం మాజీ డైరెక్టర్ శిరం వెంకట్రావు ,జిల్లెల్లదుర్గారావు ,సోమిశెట్టి వెంకటేష్, నన్నం దుర్గా,కాపు సంఘ నాయకులు తిరుమలనాథుని కిరణ్, కోన హేమ సుందర్రావు, యాసలపూడి శ్రీనివాసరావు, కోప్పిశెట్టి వెంకటేశ్వరరావు జిల్లెల్ల మోహన్, ఎం ఎస్ నాయుడు, ముద్దాన రామారావు, బీరం శ్రీనివాసరావు, సానాటి రమేష్, పులప ఆంజనేయులు, కటిక విజయకుమార్, కర్రీ గౌరీ సంకాబత్తుల అశోక్, దొడ్ల రాజా, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు

■ పోరాట పటిమ ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకం ■ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**విజయవాడ పశ్చిమ జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ డాక్టర్జి.సృజన అన్నారు. తెలుగు ప్రజల పౌరుషాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహా యోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ సృజన... అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల మాలలు అలంకరించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ మన్యం ప్రజల్లో అల్లూరి సీతారామరాజు తెచ్చిన చైతన్యం, ప్రజలు స్వేచ్ఛావాయువులు పీల్చుకునేందుకు బ్రిటిష్‌వారిపై ఆయన చేసిన పోరాటం, త్యాగం ఎప్పటికీ నిలిచి ఉంటాయని.. సమాజానికి ఆయన అందించిన స్ఫూర్తి మార్గంలో నడుస్తూ.. ఆ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని కలెక్టర్ సృజన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జ్ బీసీ సంక్షేమ అధికారి ఇ.కిరణ్మయి, కలెక్టరేట్ ఏవో సీహెచ్ నాగలక్ష్మి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం బిసి సంక్షేమ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, విముక్తి పోరాటాన్ని చేసిన.ల్ మహనీయుడు కొమురయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినపడగానే మొట్ట మొదట గుర్తుకొచ్చేది దొడ్డి కొమురయ్య పేరేనని ఆయన తెలిపారుదొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య అని చెప్పారు. వరంగల్ జిల్లాలోని సాధారణ గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహోన్నత ఉద్యమానికి ఆధ్యుడయ్యాడని అన్నారు .తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుగా ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోసాడని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, బీసీ సంక్షేమ అధికారిని ఇందిర, జిల్లా ఉపాధి కల్పనాధికారి విజేత, తదితరులు పాల్గొన్నారు.

## 53 వ,డివిజన్ రాయల్ హోటల్ సెంటర్ లో ఘనంగా వి ఎమ్ రంగా జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ జులై 4 (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 53 వ ,డివిజనులో గురువారం దివంగత వంగవీటి మోహన రంగా 77 వ,జయంతి వేడుకలు 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు ఆధ్వర్యంలో రాయల్ హోటల్ సెంటర్ వద్ద ఉన్న రంగా విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రంగా విగ్రహానికి నరహరశెట్టి జ్యోతి పూజా కార్యక్రమాలు నిర్వహించగా, పిల్లా రవి చేతులు మీదుగా పుట్టినరోజు కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు,పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గురుమహంతు మహేష్, విశ్వనాథ్ రవి, ఛాన్ భాషా, సోల్జర్, కౌసర్, పడాల రాజేష్, కంచి బాబు, పంచకర్ల రాంబాబు, కొరగంజి భాను, నాగోతి గురు, కర్రీ గౌరి, తోత్తడి దుర్గారావు, జిల్లెళ్ల రామారావు, నల్లబెల్లి మోహన్, ఖాజా, మతీన్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా ఘాట్ నందుయశోద కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

■ సంపర సురేష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం, తోపుడు బండి పంపిణీ



**విజయవాడ పశ్చిమ జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** యశోద కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా సేవలు పరంపర లో భాగంగా గురువారం నిరుపేద జీవనోపాధి నిమిత్తం తోపుడు బండి ఇచ్చారు. ఆలాగే పేదలకు అన్నదానం,పండ్ల రసాలు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంపర సురేష్ కుమార్ విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి తోపుడు బండిని బహుకరించారు. ఈ కార్యక్రమంలో యశోద కృష్ణ సేవా సమితి అధ్యక్షులు దుక్క వేణు , నగర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు విశ్వనాధ్ రవి ,దుర్గా ఘాట్ పురోహిత సంఘం అధ్యక్షులు బి రామకృష్ణ శర్మ. దుఃఖ వేణు, బ్రదర్స్.ముదిలి ప్రసన్నకుమార్.ఆవాల రామకృష్ణ . దువ్వ బాలు. ఎస్.కె రషీద్.పోతిన శివ. సంకాబత్తుల రమేష్. దొడ్ల రాజా. అడ్డకర్ల హరి తదితరులు పాల్గొన్నారు.

## 46వ డివిజన్ లో భీమనవరి పేట నాగమ్మ సత్రం ఎదురు పేదలకు చికెన్, పలావుతో పసందైన విందు



**విజయవాడ పశ్చిమ జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బి సి నాయకులు గుర్రం కొండ ఆధ్వర్యంలో గురువారం ప్రజా నాయకుడు దివంగత మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన్ రంగా 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిలు మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా ,అడ్డురి శ్రీరామ్ ,అమ్మిశెట్టి వాసు , బాడిత శంకర్, కాండ్రేగుల రవీంద్ర కలిసి రంగా చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి 600 మందికి చికెన్ పలావు తో పసందైన విందు (అన్నదానం) చేసి రంగా మీద వున్న అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమం లో 46వ డివిజన్ అధ్యక్షులు ధీటి ప్రభు దాస్, సెక్రటరీ ధనల శ్రీనివాస్ ,సిటీ కార్యదర్శి ఖాజా,నాగోతి రామారావు, బి సి నాయకులు ఎనిగళ్ళ అమర్ బాబు, బీజేపీ నాయకులు పట్నాయక్ ,భాస్కర్ రావు ,క్లస్టర్ ఇంచార్జ్ లోకేష్ ,జనసేన నాయకులు బుధన ప్రసాద్ , బాధల శివ , పీతల హరిబాబు ,గుర్రం ప్రసాద్,శ్రీను నాయక్, పాలవాయి దాసు ,చుక్క నరేష్,గోపిశెట్టి వెంకన్న ,పల్లిపొగు ప్రసాద్ ,బేవార లోకేష్, మధు, మహేంద్ర,ఉదయ్,మురళి నాయక, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## 56 వ,డివిజనులో ఘనంగా వి ఎమ్ రంగా జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 56 వ డివిజన్ లో రౌతు వాసు ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నాయకులు అమ్మి శెట్టి వాసు , మల్లెపు విజయలక్ష్మి , టిడిపి పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షులు సందక సురేష్ , బిజెపి పార్టీ నున్నా కిష్ణ , జనసేన పార్టీ ముద్ర బోయిన దేవికి జనసేన పార్టీ టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఫైల్స్ దగ్ధం చేసిన దోషులను శిక్షిస్తాం - మంత్రి కొల్లు రవీంద్ర!!!

■ ఘటనపై విచారణ కు ఆదేశం!!!




**మచిలీపట్నం జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం బుధవారం కృష్ణా జిల్లా యనమలకుదురు కరకట్టపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కు చెందిన ఫైల్స్ దగ్ధం చేసిన ఘటన పై మైన్స్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పందించారు. రాత్రి పది గంటల సమయంలో గోనెసంచులతో కొన్ని ముఖ్యమైన ఫైల్స్ ని పొల్యూషన్ బోర్డ్ సిబ్బంది తీసుకువచ్చి రోడ్డు పక్కన దగ్ధం చేశారని ఈ విషయాన్ని ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంది అని అన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి వైసిపి నాయకులు వాళ్లకు సహకరించిన కొంతమంది ఉద్యోగులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని చట్టం ఎవరిని ఉపేక్షించదని దానిపై ఎంక్వయిరీ చేయిస్తాం దోషులను కచ్చితంగా శిక్షిస్తామని తెలిపారు. ఘటనపై పూర్తి స్థాయి లో విచారణకు ఆదేశించామన్న మంత్రి కొల్లు ఘటనలో కొంత మంది అధికారుల ప్రమేయం ఉన్నట్టు తెలుస్తుందన్నారు. ఘటనలో భాగస్వాములైన ఏ ఒక్కరినీ ఉపేక్షించమని హెచ్చరించారు. ఫైల్స్ దగ్ధం చేసిన వారిని వెంటపడి పట్టుకున్న స్థానికులు సదరు విషయాన్ని స్థానిక ఎమ్మెల్యేతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి!!!

■ నివాళులర్పించిన కృష్ణా జిల్లా ఎస్పీ!!!



**మచిలీపట్నం జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని కృష్ణాజిల్లా పోలీసులు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి , అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటేశ్వరరావు, ఏ ఆర్ అడిషనల్ ఎస్పీడి ప్రసాద్ అల్లూరి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సాయుధ పోరాటంతోనే భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని అల్లూరి సీతారామరాజు తాను నమ్మిన సిద్ధాంతం కోసం అతి చిన్న వయసులోనే తన ప్రాణాలను తృణ ప్రాయంగా భావించి, 27 ఏళ్ల ప్రాయంలోనే అమరుడైన యోధుడని ఆయన బ్రిటిష్ వారి పరిపాలన అంతమవ్వటానికి ఆనంద్ త్యాగం చేసిన వీరుడని ఎస్పీ అన్నారు. తెల్ల దొరల దాస్యానికి బలవుతున్న మన్యం వాసుల కష్టాలను కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడిని ఎదుర్కోవడానికి, గిరిజనులకు అండగా నిలిచారన్నారు. గిరిజనుల హక్కుల గురించి అవగాహన కల్పించి, వారిలో ధైర్యాన్ని పెంచారని, దురలవాట్లకు దూరంచేసి, స్వాతంత్ర పోరాటానికి మన్యం ప్రజలను సిద్ధం చేశారని ఎస్పీ అద్నాన్ అన్నారు. భారత స్వాతంత్ర చరిత్రలో ఒక మహోజ్వల శక్తిగా వెలుగొంది, బ్రిటిష్ సైన్యాన్ని ఎదుర్కోవడంలో చూపిన తెగువ, సాధించిన విజయాలు మనలో ఎంతో ధైర్యాన్ని నింపుతాయి అని, అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డి ఎస్ పి వెంకటేశ్వరరావు , ఎస్బి ఇన్స్పెక్టర్ రంగనాథ్, ఆర్ ఐ లు కృష్ణంరాజు, సతీష్, ఏఓ మూర్తి, కార్యాలయ సిబ్బంది, ఎస్ బి డి సి ఆర్ బి స్పెషల్ పార్టీ ఆయా విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సీఐ ముత్తు కు శుభాకాంక్షలు తెలిపిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం

**కూకట్ పల్లి, జులై 4 (వార్తాప్రభ):** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఇటీవల నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన కొత్తపల్లి ముత్తు ను గురువారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు సిఐ ముత్తు ను




మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సంఘాలు వారు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ నాయి, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నాయి,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు నాయి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ .




**భద్రాద్రి కొత్తగూడెం జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ లోని అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో నమోదు అయిన పిల్లల వివరాలు, గర్భిణీ స్త్రీల వివరాల రిజిస్టర్ ను తనిఖీ చేశారు. అంగన్వాడీ పిల్లలు వారి తల్లులు, గర్భిణీ స్త్రీలతో మాట్లాడి వారికి ఇచ్చే పోషక ఆహారవివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లల బరువు, కొలతలు నమోదు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. రిజిస్టర్లు నమోదైన పిల్లల బరువు కొలతలను స్వయంగా కలెక్టర్ బరువును తూచి సరిపోల్చారు. శ్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా నాణ్యమైన పోషక ఆహారం పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు పాలిచ్చే తల్లులకు అందించే పోషకాహారం, సేవలు బాగున్నాయని మహిళా శిశు సంక్షేమ అధికారి విజేతను సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల గుండెచప్పుడు వంగవీటి మోహన రంగా

■ బిజెపి నాయకులు వడ్లాని మాధవరావు ఆధ్వర్యంలో ఘనంగా రంగా జయంతి ■ శంకర్ కేఫ్ సెంటర్లో బిజెపి పతాకాన్ని ఆవిష్కరించిన అడ్డూరి శ్రీరామ్

**విజయవాడ పశ్చిమ జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజల హృదయాల్లో వంగవీటి రంగాకు చెక్కుచెదరని స్థానం ఉందని, ఆయన పేద ప్రజల గుండె చప్పుడుగా నిలిచిపోయారని బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ కొనియాడారు. గురువారం శంకర్ కేఫ్ సెంటర్లో బిజెపి నాయకులు, కాపునాడు రాష్ట్ర నాయకులు,బీజేపీ నాయకులు వడ్లాని మాధవరావు ఆధ్వర్యంలో దివంగత వంగవీటి రంగా 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును అడ్డూరి శ్రీరామ్, మాధవరావు కట్ చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. బిజెపి పతాకాన్ని శ్రీరామ్ ఆవిష్కరించారు. అలాగే మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి, భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం స్వర్గీయ వంగవీటి మోహనరంగా తన జీవితాంతం వరకు కృషి చేశారని నివాళులర్పించారు. రంగా ఆశయ సాధన కోసం తాము కృషి చేస్తామని చెప్పారు. దివంగత మోహనరంగా తో పాటు ఎంతో కాలం కలిసి ప్రయాణం సాగించిన వడ్లాని మాధవరావు రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషికి తమ వంతు సహకారం అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ దివంగత





వంగవీటి మోహన రంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడారని కొనియాడారు. ఆయన స్ఫూర్తి యువతకు ఆదర్శప్రాయమని అన్నారు. రంగా సహచరులైన వడ్లాని మాధవరావు నేతృతంలో రంగా ఆశయాల సాధనకు తామంతా సహకరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా వడ్లాని మాధవరావు మాట్లాడుతూ పేదల కోసం స్వర్గీయ వంగవీటి మోహనరంగా తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. దివంగత వంగవీటి మోహన రంగా ప్రజల హృదయాల్లో చిరంజీవిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలంకి, తెలుగుదేశం నాయకులు మరుపిళ్ళ తిరుమలేష్ , జాతీయ బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కనిశెట్టి లక్ష్మణరావు, ప్రముఖ న్యాయవాది సూరా బత్తుల మల్లేశ్వరరావు, బిజెపి నాయకులు సంజయ్ జైన్, భోగవల్లి శ్రీధర్, బి. శివకుమార్ పట్నాయక్, గణేష్, అవ్వారు బుల్లబ్బాయి, పోతిన బేసికంటేశ్వరుడు, దుర్బేసుల హుస్సేన్ , ముద్దాన లీలా ప్రసాద్ , బిజెపి తూర్పు ఇన్చార్జి పోతంశెట్టి నాగేశ్వరరావు, కాపునాడు నాయకులు యర్రంశెట్టి అంజిబాబు,దొడ్లరాజా, జనసేన నాయకులు లింగం శివప్రసాద్, మల్లెపు విజయలక్ష్మి , స్థానిక ప్రముఖులు చందన నాగేశ్వరరావు, ఏలూరు వెంకన్న, కుప్పా విజయభాస్కర్ , ముత్యాల వంశీకృష్ణ, మద్దాల భాస్కర్, చందన సతీష్ కుమార్, పల్లంటి దుర్గారావు, సనక వెంకటేశ్వరరావు, మజ్జి మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఒకే వేదికపై ఘనంగా ఇద్దరి జయంతి వేడుకలు నిర్వహించిన తిరుపతి దంపతులు



**విజయవాడ పశ్చిమ జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెల్లదొరలను గడగడలాడించి తెల్ల దుర్మార్గుల తూటాలకు అసువులు బాసిన స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరు సీతారామరాజు జయంతి, అలాగే పేదలపాలిట పెన్నిధి పేదల కోసం పోరాటం లో ముష్కరులు చేతిలో హతుడైన దివంగత మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలను 42 వ,డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు తిరుపతి అనూష,తిరుపతి సురేష్ దంపతులు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్వాతి రోడ్డు శివాలయం సెంటర్ లో అమర వీరులిద్దరికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు తిరుపతి అనూష సురేష్ మాట్లాడుతూ... దేశప్రజల కోసం స్వతంత్ర పోరాటంలో ప్రాణాలను ఫణంగా పెట్టిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఐతే అదేవిధంగా మరొక మహానాయకుడు తాను చనిపోతానని తెలిసినా పేద ప్రజల కోసం ప్రాణాలను వదిలేసిన గొప్ప వ్యక్తి వంగవీటి మోహనరంగా అని వారి ప్రాణ త్యాగాలను కొనియాడారు. ఇలాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తిరుపతి సురేష్ మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు, వంగవీటి మోహన్ రంగా లాంటి మహనీయుల అడుగుజాడల్ని ఆదర్శంగా తీసుకొని పేద ప్రజల కోసం తోటి మనుషులు కోసం సహాయం చేయడం,సేవ చేయడం వంటివి యువత నేర్చుకోవాలని డ్రగ్స్ కి బానిసలు కాకుండా దేశానికి, రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు కి పునాదులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు సుబ్బయ్యజనసేన నాయకులు ఎమ్ డి ఆయాజ్,దాసి రామ్మోహన్, కానాల వినోద్ కుమార్, పసుపులేటి నాగకృష్ణ, సాయిన వేణు, నాగభూషణం, పైడి శ్రీను, మూర్తి రాజు, ఎస్ కే అలీ, ఆదిత్య రెడ్డి, సుబ్బారెడ్డి, రాజేష్ నాయుడు మరియు జనసేన పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు కి హిందూ హైస్కూల్ సిబ్బంది ఘన నివాళి



**విజయవాడ పశ్చిమ జులై 4 :- (వార్తా ప్రభ ప్రతినిధి)** అతి చిన్న వయసులోనే దేశ స్వతంత్రం కోసం అసువులు బాసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రను పోరాటపటిమను నేటి విద్యార్థులు చిన్నతనం నుంచే అలవర్చుకోవాలని ఎస్ కె పి వి హిందూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మన్యం వీరుని నూట ఇరవై ఏడవ జయంతి వేడుకలను ఎస్ కే పి వి వి హిందూ హై స్కూల్ లో గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఉపాధ్యాయ సిబ్బంది అల్లూరి చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు సోము భరత్ కుమార్, యు వెంకటేశ్వరరావు, జే ఆనందకుమార్, శ్రీరామ్ ఇందిరా, డాక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు, కే శ్రీనివాస్, చిట్టా రాజశేఖర్, ఎం వి సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముసపెట్ సర్కిల్ కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ లు నిరసన.



**కూకట్ పల్లి, జులై 4 (వార్తాప్రభ):** గత సంవత్సర కాలంగా మూసాపేట్ సర్కిల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాల్మన్ రాజ్ యొక్క అరాచకాలు తట్టుకోలేక శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్ ఎఫ్ ఎ లు ముక్కుమ్మడిగా డిప్యూటీ కమిషనర్ కి కంప్లైంట్ చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే శానిటేషన్ విభాగంలో పని చేస్తే పారిశుద్య కార్మికుల సమస్యలపై (డెత్ ఫైల్స్,మెడికల్ ఫైలు )పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించాలని మరియు వారికి ఇవ్వాల్సిన సామాగ్రి అనగా (సున్నం,బ్లీచింగ్, చీపుర్లు )సకాలంలో అందట్లేవని ఇచ్చే సామాగ్రి కూడా అరకొరగా ఇస్తున్నారు అని మెడికల్ ఆఫీసర్ ని అడగడంతో నా మీద మీటింగ్ లో పై అధికారి దగ్గర చెప్తారా అని నన్ను డైరెక్ట్ మీరు అడిగే అంత దమ్ముందా, మీ అంతు చూస్తా అని బెదిరించి, దుర్భాషలాడి వ్యక్తిగతంగా ఎస్ ఎఫ్ ఏ లను కొట్టడానికి ప్రయత్నించడం జరిగింది. ఆ క్రమంలో కొంతమంది ఎస్ఎఫ్ఎ లు వాదించడం తో అక్కడ యుద్ధ వాతావరణం నెలకొవడం జరిగింది. ఎస్ ఎఫ్ ఏ లు మా హక్కులను అడగడం కూడా తప్పు అని ప్రశ్నించడంతో వారిని వ్యక్తిగతంగా దూషిస్తూ బూతు మాటలతో వ్యక్తిగతంగా దాడి చేయడం జరిగింది. ఈ ప్రక్రియను ఖండిస్తూ సర్కిల్ లో పనిచేస్తున్న ఎస్ఎఫ్ఎల్ అందరూ విధులు బహిష్కరించి ఆఫీస్ గేట్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించి,పెద్ద ఎత్తున మెడికల్ అధికారికి వ్యతిరేక నినాదాలు చేసి ఆ తర్వాత డిప్యూటీ కమిషనర్ రమేష్ కి ఫిర్యాదు చేసి లెటర్ ను ఇవ్వడం జరిగింది.

# పెరటి తోటల పెంపకం.. ప్రకృతితో అనుబంధం - జిల్లా కలెక్టర్!!!!



**మచిలీపట్నం జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెరటి తోటల పెంపకం ద్వారా ప్రకృతితో ప్రత్యేక అనుబంధం ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. గురువారం ఉదయం ఆయన కలక్టరేట్ లోని సమావేశపు మందిరంలో పాఠశాల ప్రాంగణంలో పెరటి తోటల పెంపకం(కిచెన్ గార్డెన్)పై విద్య, అటవీ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషక విలువలు ఎక్కువగా ఉండే కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల తోటల పెంపకం, వినియోగంతో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. సేంద్రీయ పద్ధతుల ద్వారా మంచి ఆహారాన్ని పండించే విధానం, పర్యావరణంపై విజ్ఞానాన్ని పెంపొందించడం, నేలల సంరక్షణ తదితర అంశాలపై పెరటి తోటల పెంపకం ద్వారా విద్యార్థులకు అవగాహన ఏర్పర్చాలన్నారు. దీన్ని ప్రోత్సహించేందుకుగాను జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 100 పాఠశాలల్లో పెరటి తోటల పెంపకంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 10న మచిలీపట్నం, 11న గుడివాడ, 12న ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల పరిధిలో పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. తక్కువ స్థలంలో వివిధ రకాల పెరటి తోటల పెంపకానికి సంబంధించిన విత్తనాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్ర ప్రతినిధులకు సూచించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో ప్రతి ఒక్క విద్యార్థి మొక్కను నాటి సంరక్షించే విధంగా ప్రోత్సహించాలని, అందుకు మొక్కల పంపిణీకి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అటవీశాఖ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారిణి తాహెర సుల్తాన, వ్యవసాయ శాఖ జెడి ఎన్ పద్మావతి, ఉద్యానవన శాఖ అధికారిణి జే జ్యోతి, పిడి డిఆర్డిఎ (ఇంచార్జ్) ఎస్వి నాగేశ్వర నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి షాహిద్ బాబు, బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ రావు, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్ర ప్రతినిధి జి కృష్ణవేణి, నిమ్మకూరు ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రిన్సిపల్ ఎంవీ పద్మ కుమారి, వ్యవసాయ శాఖ ఏడిఏ పార్థసారథి రావు, ఏడి మణిధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ బి ఐ 69 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



**మల్కాజిగిరి జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎస్ బి ఐ 69 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సందర్భంగా సోమవారం వెస్ట్ మల్కాజిగిరి బ్రాంచ్ లో వేడుకలు నిర్వహించారు. ఈ మేనేజర్ సాయిలత మాట్లాడుతూ ఖాతాదారుల సహకారంతో ఇంత స్థాయి చేరిందని అన్నారు. ఈ సందర్భంగా ఖాతాదారులతో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సిబ్బంది కిరణ్మయి, దివ్య, శ్రీకాంత్, పాత్రో, నవీన్ ఖాతాదారులు ఏవీ స్వామి, నూర్, గంగాధర్, విజయ ప్రసాద రెడ్డి, కనకతార, రాజేశ్వరి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవుల కన్నా- ప్రజా సేవ ముఖ్యమని రాజకీయాలంటే స్వార్థం కోసం కాదని నిరూపించిన వి ఎమ్ రంగా

■ రాష్ట్ర ప్రభుత్వ ఒక పథకానికి వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలి
■ రాష్ట్రంలో ఓ జిల్లా కి వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలి
■ వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్

**విజయవాడ పశ్చిమ జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సమాజ శ్రేయస్సు కోసమనిఆశయాల కోసం అశువులు బారిన నేత దివంగత వంగవీటి మోహన రంగా కి ఘనంగా నివాళులర్పిస్తున్నామని పోతిన వెంకట మహేష్ వైఎస్ఆర్సిపి నాయకులు అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి దిశగా వంగవీటి మోహన రంగా నిరంతరం కృషి చేశారు. అందుకే వారు ఆ వర్గాల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పోతిన అన్నారు. రంగా లాగా పేద సామాన్య వర్గాల పట్ల ప్రేమ మాలాంటి ఉద్యమ నాయకులు సమాజ హితం కోరే వారే చూపగలరన్నారు. నాడు నేడు తాను ప్రతిపక్షంలోనే ఉన్నా రంగా విషయంలో నా స్వరం మారదని పోతిన అన్నారు. వంగవీటి రాధాకృష్ణ నాడు ప్రతిపక్షంలో నేడు అధికార పక్షంలో ఉన్నారు. రాధాకృష్ణ రంగా అభిమానుల సంక్షేమ బాధ్యత తీసుకోవాలని పోతిన పిలుపునిచ్చారు. వంగవీటి మోహన రంగా పేరు మీద జిల్లా ఏర్పాటు, ఒక పథకానికి పేరు మరియు స్మృతి వనం ఏర్పాటు చేయించే బాధ్యత రాధాకృష్ణ పైనే ఉంది. ఎందుకంటే రాధాకృష్ణ చంద్రబాబు నాయుడు కి పవన్ కళ్యాణ్ కి దగ్గర మనిషి అని అందరికీ తెలుసు. రాజకీయ అవసరాల కోసం ఒక సామాజిక వర్గాన్ని చాలామంది నాయకులు వాడుకుంటున్నారు కానీ వారి అభివృద్ధి సంక్షేమంపై కూడా రాధాకృష్ణ దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నానని పోతిన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాల మారుతి, కొరగంజి వెంకటరమణ, మద్దిల రామకృష్ణ, బత్తుల పాండు, పొట్నూరి శ్రీనివాసరావు, అడ్డూరి తమ్మరావు, షేక్ షాహినా, ఎం హనుమాన్, సిగ్నం శెట్టి రాము గుప్తా,



నేమాల సంజీవరావు, బందె చూడు శ్రీనివాసరావు, తవ్వ మారుతి, నూనె సోమశేఖర్, సాలికలి నరేష్, పైలా పవన్, సుభాని భాను, పిల్లా శంకర్, తమ్మిన రఘు, బంగారు సూకరాజు ,సోమి మహేష్, లండా ప్రశాంత్ తమ్మిన అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# వేలంపాట గడువు దాటినా చేపలు వెళ్ళలేదు

■ గడువు తీరినా కట్టెలు కొట్టడంపై గ్రామస్తులు మండిపాటు



**చేజర్ల జులై 04 (వార్తాప్రభ)** మండలంలోని మాముదూరు గ్రామపంచాయతీ చెరువు వేలం పాటలు పసలీ కాలం జూన్ 30కి గడువు ముగియడంతో గడువుకు ముందే చెరువులో చేపలు పట్టాల్సిన కాలం దాటిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. గడువు దాటిపోయినా ఇంకా చెరువులో చేపలు పట్టకపోవడంతో అది పూర్తిగా పంచాయతీ ఆధీనంలోకి రావాల్సి ఉండగా గడువు దాటిపోయిన తర్వాత కూడా చెరువులో విచ్చలవిడిగా అడ్డు అదుపు లేకుండా కంప కర్ర కట్టెలు కొట్టడంతో మాముదూరు గ్రామస్తులు తీవ్రంగా మండి పడుతున్నారు. గడువు లోపల పట్టకపోవడంతో ప్రస్తుతం వరి సీజన్ కావటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీని మీద జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు మాముదూరు గ్రామస్తులు తెలిపారు. ఈవోపీఆర్డి రామయ్య వివరణ అడగగా వేలంపాటల పసలీ కాలం ప్రతి ఏటా జూన్ 30కి గడువు ముగుస్తుందని అలాగే ఈ సంవత్సరం జూన్ 30 కి మాముదూరు చెరువు వేలం పాటల పసలీ కాలం ముగిసిందని తెలిపారు. అయినా మాముదూరు చెరువులో చేపలు పట్టక పోవడానికి కారణాలు ఏమయ్యి ఉంటాయో ఇలా ఎందుకు జరిగిందో పంచాయతీ కార్యదర్శిని అడిగి వివరాలు తెలుసుకుని పూర్తి వివరాలు వెల్లడిస్తానని చెప్పడం జరిగినది.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



**మచిలీపట్నం జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేసి తుపాకీ గుళ్ళకు ప్రాణాలు వదిలిన అల్లూరి సీతారామరాజు చరిత్ర నేటి యువతకు ఆదర్శప్రాయమని విద్యుత్ శాఖ బందరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం భాస్కరరావు అన్నారు. డివిజన్ కార్యాలయంలో భాస్కరరావు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన త్యాగనిరతిని వివరించి నివాళులర్పించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ప్రతి వ్యక్తి ఆశయాలను, ఆదర్శలను యువత తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర రావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్విత గ్రూప్ రూ.2,000 కోట్ల భారీ గృహ సముదాయ ప్రాజెక్టు

- హైదరాబాద్ సమీపంలోని కొల్లూరు వద్ద 'ఇవానా' ప్రాజెక్టు
- 12.9 ఎకరాల విస్తీర్ణంలో రెండు దశల్లో 1,850 యూనిట్ల నిర్మాణం
- 15 అంతస్తుల్లో 2 టవర్లు, 36 అంతస్తుల్లో 4 టవర్ల ఏర్పాటు
- మీడియాతో అన్విత గ్రూప్ సీఎండీ అచ్యుతరావు బొప్పన







ANVITA
BUILDING HAPPINESS

**హైదరాబాద్, జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రియల్టీ రంగంలో ఉన్న అన్విత గ్రూప్ రూ. 2,000 కోట్ల విలువైన భారీ ప్రాజెక్టు చేపట్టింది. ఇవానా పేరుతో హైదరాబాద్ సమీపంలోని కొల్లూరు వద్ద భారీ గృహ నిర్మాణ ప్రాజెక్టును నిర్మిస్తోంది. 12.9 ఎకరాల్లో రెండు దశల్లో 1,850 ఫ్లాట్లను ఏర్పాటు చేస్తోంది. మొదటి దశలో భాగంగా 3.5 ఎకరాల విస్తీర్ణంలో 15 అంతస్తుల్లో 2 టవర్లలో 450 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి కావస్తోంది. వీటిని 2024 డిసెంబర్‌లోగా కొనుగోలుదార్లకు అప్పగిస్తారు. ఇక రెండవ దశలో 9.25 ఎకరాల్లో 36 అంతస్తుల్లో 4 టవర్లను నిర్మించనుంది. ఇందులో భాగంగా 1,400 ఫ్లాట్లను 2027లో కస్టమర్లకు అందజేస్తామని అన్విత గ్రూప్ సీఎండీ అచ్యుతరావు బొప్పన గురువారమిక్కడ మీడియాకు తెలిపారు. ప్రారంభ ఆఫర్ కింద చదరపు అడుగు రూ. 6,500లకు విక్రయిస్తున్నట్టు వెల్లడించారు. నిర్మాణ వ్యయం తొలి దశ ప్రాజెక్టుకు రూ. 380 కోట్లు, రెండవ దశకు రూ. 1,600 కోట్లకుపైగా అవుతుందని అంచనాగా చెప్పారు. 1 నుంచి 34వ అంతస్తు వరకు 1,360–2,580 చదరపు అడుగుల విస్తీర్ణంలో 2–3 పడక గదులను నిర్మిస్తారు. 35–36 అంతస్తుల్లో స్కై విల్లాలు 4 బెడ్రూంలతో 2,900–5,070 చదరపు అడుగుల విస్తీర్ణంలో విలాసవంతంగా రానున్నాయి. కారు పార్కింగ్ స్థలం సైతం మొదట్లోనే రిజిస్ట్రేషన్‌సహా అప్పగిస్తారు. ఇవానా మొదటి దశలో 8 లక్షలు, రెండవ దశలో 28 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు ఉంటాయని కంపెనీ డైరెక్టర్ అనూప్ బొప్పన చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుడివాడ సమీపంలోని పెదపాలపర్రుకు చెందిన బొప్పన అచ్యుతరావు సివిల్ ఇంజనీర్. ఎల్‌అండ్‌టీలో పనిచేసిన అనుభవం ఉంది. ఆ తర్వాత దుబాయిలో కొంత కాలం ఉద్యోగం చేశారు. 2004 నుంచి దుబాయిలో వ్యాపారం మొదలుపెట్టారు. ఇతర సంస్థల భాగస్వామ్యంతో నిర్మాణ రంగంలోకి ప్రవేశించారు. ప్రస్తుతం సొంతంగా భారీ గృహ సముదాయ ప్రాజెక్టులను చేపడుతున్నారు. భారత్‌లో 6, అమెరికాలో 3 స్థిరాస్తి ప్రాజెక్టులను చేపట్టారు.

## అన్ని ఆదాయ వర్గాలకు అనువుగా..

ఇవానా గృహ సముదాయాన్ని అన్ని ఆదాయ వర్గాలకు అనువుగా నిర్మిస్తున్నట్టు అచ్యుతరావు తెలిపారు. తాను సైతం మధ్యతరగతి నుంచి వచ్చానని చెప్పారు. తొలుత అద్దె ఇళ్లలో ఉన్నానని, మూడు దశాబ్దాల్లో అంచలంచెలుగా ఎదిగామని వివరించారు. అపార్ట్‌మెంట్లలో ఉండేవారి అభిరుచులు, వారి అంచనాలను పరిగణలోకి తీసుకునే సమగ్ర ప్రణాళికతో సాధ్యమైనన్ని వసతులు కల్పిస్తూ నిర్మాణాలు చేపడుతున్నట్టు తెలిపారు.

## గ్యాడ్జెట్ల నుంచి గార్డెన్‌కు..

భార్యాభర్తలిద్దరూ వృత్తి, వ్యాపారాల్లో నిమగ్నమైతే వారి కుటుంబంలోని చిన్నారులు, వృద్ధులు మొబైల్, టీవీ, కంప్యూటర్లతో కాలక్షేపం చేస్తున్నారు. ఈ పద్ధతిని దూరం చేసి వారు కూడా ఆహ్లాదకరంగా ఉద్యానాల్లో విహరించేలా, క్రీడలతో మానసికోల్లాసం పొందేలా తమ నివాస ప్రాంగణాన్ని తీర్చిదిద్దుతున్నామని అచ్యుతరావు తెలిపారు. ఒక లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు క్లబ్ హౌస్‌లు నిర్మిస్తున్నామని.. ఇవి కాక టవర్లపైన ఒక లక్ష చదరపు అడుగుల్లో గార్డెన్, స్విమ్మింగ్ పూల్‌తోపాటు 3 బేస్‌మెంట్ పార్కింగ్‌ల తరువాత ఒక ఫ్లోర్ మొత్తాన్ని చిన్నారులు, పెద్దల వ్యాహ్యాళికి అనువుగా కేటాయించామని చెప్పారు. వాకింగ్, సైక్లింగ్ ట్రాక్స్ ఉంటాయి. అపార్ట్‌మెంట్ల నిర్వహణ కోసం ఫ్లాట్ యజమానులు ఏర్పాటు చేసుకునే కార్పస్ ఫండ్‌కు అదనంగా తాము కల్పిస్తున్న కొన్ని క్రీడా సదుపాయాలకు కోచ్‌ల సహా నిర్వహణ నిమిత్తం తమ సంస్థ తరఫునా ఫండ్ నెలకొల్పి ఫ్లాట్ యజమానులకు భారం లేకుండా కొనసాగిస్తామని ఆయన అన్నారు.

## 1,000 మందితో ఫంక్షన్ చేసుకునేలా..

3.5 ఎకరాల్లో నిర్మిస్తున్న పార్కుతోపాటు ఇతర సదుపాయాల వల్ల 1,000 మంది వరకు అతిథులతో పెళ్లిళ్ల వంటి శుభకార్యాలు చేసుకునేందుకూ నివాసితులకు సౌకర్యంగా ఉంటుందని అచ్యుతరావు తెలిపారు. సూపర్‌మార్కెట్, బ్యాంక్, పిల్లల ట్యూషన్లకు కావాల్సిన గదులతోపాటు చిన్నారుల కోసం క్రష్ కూడా నిర్మిస్తామని చెప్పారు. వర్క్ ఫ్రం హోమ్‌కు వీలుగా ప్రతి టవర్‌లో కింది అంతస్తుల్లో ఏర్పాట్లు ఉంటాయన్నారు.

## అంత్యక్రియలకు ప్రత్యేకంగా..

అపార్ట్‌మెంట్‌లో ఎవరైనా చనిపోతే అంత్యక్రియల ఏర్పాట్ల కోసం ఆ కుటుంబ సభ్యులు చాలా ఇబ్బందులు పడుతుంటారు. ఇతరులకు అసౌకర్యం అవుతుందని ఫీలవుతుంటారు. సుదూర ప్రాంతాలు, విదేశాల్లో ఉన్న కుటుంబ సభ్యులు వచ్చేవరకు మూడు బాడీలు ఉంచగలిగే స్థాయిలో ఫ్రీజర్ వ్యవస్థ సహా పలు ఏర్పాట్లను ప్రాంగణంలో చేస్తున్నట్టు అచ్యుతరావు వివరించారు.

## నాణ్యమైన ఉత్పత్తులనే..

ఇటీవలి సందర్భాల్లో భారీ వర్షాలు, ఈదురు గాలులకు కొన్ని హైరైజ్ అపార్ట్‌మెంట్లలో కిటికీలు పాడవడం గమనించామని, ఆ ఇబ్బంది రాకుండా అంతర్జాతీయ, అత్యుత్తమ సాంకేతిక సంస్థల ప్లానింగ్ ప్రకారం నాణ్యమైన ఉత్పత్తులనే వినియోగిస్తున్నట్టు అచ్యుతరావు వెల్లడించారు. కప్‌బోర్డులతోసహా కిచెన్ క్యాబినెట్ల వంటివి తమ వద్ద ఎంచుకోవచ్చని చెప్పారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య వర్థంతి

## కొమురయ్య విగ్రహానికి పూల మాల వేసి నివాళ్ళు అరిపించిన కురుమ సంఘం



**జగద్గిరిగుట్ట జూలై 4 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి జగద్గిరిగుట్ట లో గురువారం దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కురుమ సంఘం కమిటీ సభ్యులు. జగద్గిరిగుట్ట 126 డివిజన్లో ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ కురుమ సంఘం అధ్యక్షులు పాల కృష్ణ, సెక్రటరీ కుంటి మల్లేష్, ప్రతాప్, దుర్గయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల కృష్ణ, కుంటి మల్లేష్ మాట్లాడుతూ... నిజాం రాజుల దుష్పరిపాలన నుండి ప్రజలను రక్షించి నిజాములకు తొత్తులుగా మారి దొరలు దోపిడి చేస్తూ, దొరలు ప్రైవేట్ సైన్యమైన రజాకార్ల కామం, రక్తదాహం నుంచి ప్రజల విముక్తి కోసం రాజీలేని పోరాటం చేసి ప్రాణాల్పరించిన దొడ్డి కొమురయ్య త్యాగధనులను మరిచిపోతే చరిత్ర క్షమించదని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన, దొడ్డి కొమురయ్యను అమెరికాలోని చరిత్రకారులు కూడా కొనియాడుతుంటే, మన జాతి గర్వంతో ఉప్పొంగిపోతుందని గర్వించారు. కడవెండి, పాలకుర్తి, దేవరుప్పుల, వీర భైరాన్ పల్లి, కూటిగల్లు, నర్మెట, ధర్మపురం తండా, మొండ్రాయి, కొలుకొండ, పరకాల, ఖిలా వరంగల్ వంటి వేల గ్రామాల నేల.. వీరుల రక్తంతో తడిసి అంగుళం అంగుళం పునీతమైందని, తెలంగాణ రైతుల పోరాట పటిమను వెయ్యి కలాలు, లక్ష గళాలు ఎలుగెత్తి కీర్తించాయిని గుర్తు చేశారు. చివరికి సాయుధ పోరాటాన్ని అణిచివేసిన సైన్యాధికారులు సైతం రైతాంగ యోధుల శౌర్యాన్ని త్యాగనిరతిని తమ రహస్య నివేదికల్లో కొనియాడితే.. ఆ పత్రాలను ఇటీవల వెలికితీసి అమెరికాలోని ఫెయిర్ ఫీల్డ్ యూనివర్సిటీ 'ఫ్రం రాజ్ టు రిపబ్లిక్' పేరుతో పుస్తకం ముద్రించిందన్నారు. ఇంత అసమాన పోరాట పటిమకు నాంది పలికిన దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి ఏర్పాటు చేసిన జగద్గిరిగుట్ట కురుమ సంఘం సభ్యులకు అభినందన తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట కురుమ సంఘం అధ్యక్షులు కొడే నర్సింలు, సెక్రటరీ దేవరి మల్లేష్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బార్ షాప్ ల జోరు బెల్టు షాపులకు తరులుతున్న మద్యం తీరు

■ బీర్లు మద్యం షాపుల్లో నిల్ ..బెల్ట్ షాపులో ఫుల్ ■ గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు ■ ప్రతి మద్యం బాటీల్ పై అదనంగా 50రుపాయలు వసూలు ■ చోద్యం చేస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు ■ సిండికేట్ సింబల్స్ తో అమ్మకాలు ■ తొర్రూరు లో వైన్స్ షాపు యజమానులే ఎక్సైజ్ శాఖ అధికారులు



**తొర్రూర్ జూలై 4(వార్తా ప్రభ)** బార్ షాపుల నుండి బెల్టు షాపులకు మధ్య అమ్మకం చేస్తూ లక్షలు కూడా పెట్టుకుంటున్న బార్ షాప్ యజమానులు. ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉండడమే దీనికి కారణమని స్థానికులు చర్చించుకుంటున్నారు. బార్ అండ్ రెస్టారెంట్ల పేరుతో బెల్ట్ షాపులకు మధ్య అమ్మకం చేస్తున్న స్థానిక అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. ఈ అంశంపై మందుబాబులు పలుమార్లు అధికారులకు ఈ విషయంపై సమాచారం ఇచ్చినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం చర్చనీ అంశంగా మారింది. వైన్ షాపులు సీక్రెట్ సిండికేట్ దందాకు తెరలేపి వైన్ షాప్ అధ్యక్షుడు అనే ఒక వ్యక్తి ద్వారా అధికారులకు నెలసరి వాటాలు అందుతున్నాయని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ దందాల మూలంగా మందుబాబుల కుటుంబాలు రోడ్డున పడి లబోదిబోమంటున్నాయని విశ్వసనీయ సమాచారం. వైన్ షాపుల నుండి బెల్ట్ షాపులకు తరలించే మద్యంపై సిండికేట్ స్టిక్కర్ పేరుతో అదనంగా 20 రూపాయలు వసూలు చేయడమే కాకుండా కెఎఫ్ స్ట్రాంగ్ బీర్ కి ప్రభుత్వం 160 రూపాయలు నిర్ణయిస్తే వైన్స్ షాప్ లు మాత్రం బెల్టు షాపుల నిర్వాహకులకు 180 రూపాయలు అమ్మకాలు జరుగుతున్నారు. బెల్ట్ షాపు యజమానులు అదనంగా 40 రూపాయలు పెంచి 220 రూపాయలకు అమ్మకాలు జరుపుతున్నారని మందుబాబులు చర్చించుకుంటున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం మౌనం వహించడం అస్యస్పదంగా మారింది.

**వైన్ షాపు యజమానులే ఎక్సైజ్ శాఖ అధికారులు:**వైన్ షాపు యజమానులే ఎక్సైజ్ శాఖ అధికారులై బెల్ట్ షాపు లపై దాడులు చేస్తూ మద్యం బాటీల్లను పట్టుకపోతున్నరనీ బెల్ట్ షాపు నిర్వాహకులే చెబుతుండటం గమనార్హం. ఇదిలా ఉంటే మండల పరిధిలో ఉన్న బెల్ట్ షాపు యజమానులు వేరే ప్రాంతం నుంచి మద్యం తీసుకువస్తే అంతే సంగతి! ఆ షాపులపై వైన్ షాపు యజమానుల సమాచారం అందించిన వెంటనే బెల్ట్ షాపులపై దాడి చేసి మద్యం సీసాలను పట్టుకపోవడం పరిపాటీగా మారింది. బెల్ట్ షాపులపై దాడి చేసి పట్టుకున్న మద్యం సీసాలను ఆరు నెలల తర్వాత లెక్క ప్రకారం పై అధికారుల అదేశాల మేరకు ధ్వంసం చేయాలి. కాని ఎక్సైజ్ శాఖ దాడి లో పట్టుబడిన మద్యం ను లెక్కల ప్రకారం ధ్వంసం చేయకుండా తక్కువ మద్యాన్ని ధ్వంసం చేసి లెక్కల్లో మాత్రం సరిగ్గా చూపుతున్నారని విశ్వసనీయ సమాచారం. దీనిపై ఎక్సైజ్ జిల్లా అధికారులు స్పందించి, విచ్చలవిడిగా మద్యం అమ్మకాలకు బ్రేకు వేయాలని, ఈ దందాలకు, వత్తాసు పలుకుతున్న అధికారులపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కార్మిక నగర్ లో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన కేవైసిఎస్ రాష్ట్ర కార్యదర్శి మంగ యాకయ్య,



**జవహర్ నగర్, జూలై, 04:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్మిక నగర్ లో కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి మంగ యాకయ్య, ఆధ్వర్యంలో కీ" శే తెలంగాణ తొలి రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య కురుమ 78 వర్ధంతి ఘనంగా నిర్వహించి మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన మంగ యాకయ్య కురుమ మాట్లాడుతూ యువత దొడ్డి కొమురయ్య ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అడుగుజాడల్లో నడవాలని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కొడేపాక మహేందర్, శీను, రాజు, కమలాకర్, సత్యనారాయణ, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజార్లో అక్రమ నిర్మాణం నిలుపుదల

## వార్తా ప్రభ కథనానికి స్పందన



**ఇబ్రహీంపట్నం జూలై 04 వార్తా ప్రభ ప్రతినిధి** ఇబ్రహీంపట్నం రైతు బజార్ లో నిబంధనలకు విరుద్ధంగా, ప్రస్తుతం ఉన్న కూరగాయల వ్యాపారం నిర్వహిస్తున్న షాపును తొలగించి నూతన షాపు నిర్మిస్తున్న సంగతి పత్రికలలో రావడంతో అధికారులు స్పందించారు. వార్తా ప్రభా కథనానికి స్పందించిన స్థానిక ఎమ్మార్వో రెవెన్యూ అధికారులను సంఘటన స్థలానికి పంపి నిర్మాణాన్ని నిలిపివేశారు. రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ ను వెంటనే వ్యవహారం పై పూర్తి వివరణ ఇవ్వాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అప్పటివరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఆదేశించారు.

# మహనీయులు అల్లూరి, పింగళి, వి ఎమ్ రంగా, కొణిజేటి రోశయ్య లకు మల్లాది విష్ణు ఘన నివాళి

**విజయవాడ పశ్చిమ జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేదల కోసం జీవితాలను త్యాగం చేసిన మహనీయులకు వైసీపీ నగర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు గురువారం ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనం నందు ఘన నివాళులర్పించారు. అల్లూరి సీతారామరాజు, వంగవీటి మోహనరంగా, కొణిజేటి రోశయ్య జయంతులను పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోరాట యోధులందరూ ఒకే రోజు జన్మించారని ఈ సందర్భంగా మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు. స్వాతంత్ర్య సమరంలో అల్లూరి జరిపిన పోరాటం ఓ ప్రత్యేక అధ్యాయమని కితాబిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాలను త్యాగం చేసిన ఆ మహనీయుని నుంచి యువత స్ఫూర్తి పొందాలన్నారు. అలాగే ప్రతి సామాన్యుడికి న్యాయం జరగాలన్నదే వంగవీటి మోహనరంగా ఆశయమని మల్లాది విష్ణు అన్నారు. పేదలకు అండగా నిలిచేతత్వమే ఆయనకు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించిపెట్టిందన్నారు. తనపై నాటి టీడీపీ ప్రభుత్వం ఎన్ని దాష్టీకాలకు తెగబడినా.. ఎక్కడా వెనుకంజ వేయకుండా వాటన్నింటినీ సమర్థవంతంగా ఎదుర్కొన్నారన్నారు. ప్రజల కష్టాలను సొంత కష్టాలుగా పోరాడి విజయవాడ నగర ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారన్నారు.

**రాష్ట్ర రాజకీయాలలో రోశయ్యది చెరగని ముద్ర** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో రోశయ్య చెరగని ముద్ర వేశారని మల్లాది విష్ణు అన్నారు. సుమారు 50 ఏళ్ల తన రాజకీయ జీవితంలో గవర్నర్ గా, ముఖ్యమంత్రిగా అనేక కీలక పదవులు పోషించి వాటికి వన్నె తెచ్చారన్నారు. ఉమ్మడి ఏపీకి సుదీర్ఘకాలంపాటు ఆర్థికమంత్రిగా పనిచేసిన ఘనత రోశయ్యదేనని చెప్పారు. ఆర్థిక క్రమశిక్షణకు ఆయన



మారుపేరు అని.. బడ్జెట్ కూర్పులో ఘనాపాటిగా పేరుపొందారన్నారు. రోశయ్య వాగ్ధాటికి అసెంబ్లీ సమావేశాలు దద్దరిల్లేవని.. గొప్ప హాస్య చతురతతో పాటు ముక్కుసూటిగా మాట్లాడటం ఆయన శైలి అని చెప్పుకొచ్చారు.

**నిత్య స్మరణీయులు పింగళి వెంకయ్య** తెలుగు జాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన పింగళి వెంకయ్య నిత్య స్మరణీయులని మల్లాది విష్ణు అన్నారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకుని గురువారం పింగళి చిత్రపటానికి మల్లాది విష్ణు ఘన నివాళు లర్పించారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, మహాత్మాగాంధీకి అత్యంత విధేయునిగా, జాతీయ జెండా రూపకర్తగా పింగళి వెంకయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. 1920 దశకంలో లక్నో, నాగపూర్, కలకత్తా వంటి ప్రాంతాలలో జరిగిన స్వాతంత్ర్యోద్యమ సమావేశాలలో బ్రిటిష్ జెండాను ఎగురవేయాల్సి వచ్చిన పరిస్థితుల్లో.. మనకంటూ ఒక జాతీయ జెండా ఉండాలనే వెంకయ్య గారి ఆలోచన నుంచి పుట్టినదే మన త్రివర్ణ పతాకమని తెలిపారు. ఆయన రూపొందించిన జాతీయ పతాకం త్రివర్ణ శోభితమై కోట్లాది మంది హృదయాల్లో నిలిచిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ కీలక భూమిక పోషించి.. ప్రతి ఒక్కరిలో ఉద్యమ స్ఫూర్తి రగిలించిందని తెలిపారు. ఆ మహనీయుని సేవలను ఈ దేశం ఎప్పటికీ మరువదని చెప్పారు. కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు శర్వాణి మూర్తి, కొంగితల లక్ష్మీపతి, ఉమ్మడి రమాదేవి వెంకట్రావు, యరగొర్ల తిరుపతమ్మ శ్రీరాములు, నాయకులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పాల బుగ్గల చిన్నారులచే పుట్టినరోజు వేడుకలు



**విస్సన్నపేట,జూలై 4 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కృష్ణ మిల్క్ పాల ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షురాలు జిల్లా పాలకవర్గ సభ్యురాలు నెక్కలపు వాణిశ్రీ పాల బుగ్గల చిన్నారులచే పుట్టినరోజు వేడుకల కార్యక్రమం నిర్వహించారు. వివరాలలోకి వెళితే కృష్ణ మిల్క్ యూనియన్ బోర్డ్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పుట్టినరోజు సందర్భంగా స్థానిక పాల ఉత్పత్తిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో చిన్నారులచే కేక్ కట్ చేయించి అందరూ పండగ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు వాణిశ్రీ మాట్లాడుతూ పాల రైతుల పాలిట పెన్నిధి మన చైర్మన్ ఆంజనేయులు అని ఆమె చెప్పారు. యూనియన్ పరంగా కళ్యాణమస్తు క్షీర బందు బీమా అత్యధిక పాల ధర వేతన కార్యదర్శులకు మరియు సిబ్బందికి బోనస్ వంటి సంక్షేమ పథకాలు రైతులు సకాలంలో పశువులు బీమా చేయించుకోవడానికి చేయూత పశువుల మేత సబ్సిడీపై అందించడం మిల్క్ క్యాన్స్ పంపిణీ ప్రతి పాల కేంద్రంలో ఏ ఎం సి యు ఎనలైజర్ లు ఏర్పాట్లు తదితరాల అందిస్తూ పాల రైతుల పాలిట దేవుడుగా మన అందరికీ చల్లని ఆశీస్సులు అందిస్తున్నారని చెప్పారు.

# వంగవీటికి ఘన నివాళులు





**కృత్తివెన్ను,జూలై 4 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను వంగవీటి మోహన్ రంగా జయంతి సందర్భంగా మండలంలో గల పలు గ్రామాలలో రంగా అభిమానులు, వివిధ పార్టీల కార్యకర్తలు వంగవీటి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వంగవీటి జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ లక్ష్మీపురం గ్రామ అధ్యక్షులు పులగం చిన్నబ్బులు మరియు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు లక్ష్మీపురం గ్రామం నందు తెలుగుదేశం,జనసేన మరియు బిజెపి నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే రీతిగా ఉమ్మడి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో వంగవీటి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆంధ్రుల అభిమాన నాయకుడు వంగవీటి మోహన్ రంగా ఎప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని, ప్రజాసేవలో ఆ రీతిగా ఆయన తనదైన ముద్రను వేసి యున్నారని పలువురు వక్తలు ఆయన ఘనతను కొనియాడారు.

# పెడన అర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మాజీ సీఎం రోశయ్య జన్మదినోత్సవం



**పెడన,జూలై 4 (వార్తాప్రభ) :** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రమునందు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య 90వ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా మాజీ ముఖ్యమంత్రివర్యులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి చిన్నా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో నిబద్ధతగల ఏకైక నాయకుడు రోశయ్య అని, నేడు కొత్తగా వచ్చే రాజకీయ యువ నాయకులు రోశయ్య ఆశయాలు ఆదర్శంగా తీసుకోవాలని డా. కొల్లూరి చిన్న సూచించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం వైద్య శిబిరముల కమిటీ చైర్మన్ ఆత్మకూరి సురేష్ కుమార్ పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు జల్లూరి చిట్టి కోటయ్య ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాదర్తి శ్రీను జల్లూరి రంగారావు తుమ్మలపల్లి సుధీర్, భవిరిశెట్టి వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ మిషనరీలు ద్వారానే అనేక సేవా కార్యక్రమాలు:ఎఐసిసి అధ్యక్షుడు రిక్కీ గూటం ఘనంగా ఇండియన్ క్రిస్టియన్ డే



**కాకినాడ,జూలై 4 (వార్తాప్రభ) :** భారత దేశంలో క్రైస్తవ సంస్థల ద్వారా విద్య, వైద్యం ఉచితంగా అందించడంతో పాటు సమాజ శ్రేయస్సు కొరకు అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎఐసిసి కాకినాడ జిల్లా అధ్యక్షుడు రిక్కీ గూటం అన్నారు.హౌస్ ఆఫ్ ప్రేయర్, క్రాంతి టెలివిజన్ ఆధ్వర్యంలో మెక్లారిన్ గ్రౌండులో నిర్వహించిన ఇండియన్ క్రిస్టియన్ డే వేడుకల్లో రిక్కీ పాల్గొని మాట్లాడుతూ దేశంలో క్రైస్తవ సంస్థలు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు, అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.అనంతరం ఈ వేడుకల్లో హౌస్ ఆఫ్ ప్రేయర్ పాస్టర్ విజయ్ కుమార్, మోజెస్ వెస్లీ , ప్రశాంత్ , స్టీఫెన్ ఆనంద్,పిజి.సుధీర్,అంకిత్ రెడ్డి,శీరం ఐజాక్,మిస్పా విజయ్ కుమార్,రాకో రాజు, జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శామ్యూల్ సాగర్ తదితరులు క్రిస్టియన్ డే ప్రాముఖ్యతను వివరించారు.ఈ వేడుకలకు ముఖ్య ప్రసంగీకులుగా విజయవాడ క్రైస్టు టెంపుల్ చర్చి వ్యవస్థాపకులు డా.పాల్ .ఇమ్మానుయేల్ దైవ సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ, రూరల్ అసోసియేషన్ సభ్యులు, క్రైస్తవ సంఘాలు పాల్గొగా, సువార్త గాయనీ ,గాయకులు మోనికా రెడ్డి,జెస్సీ ఆలపించిన దైవ గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అనంతరం కేక్ కట్ చేసి క్రిస్టియన్ డే వేడుకలు ఆనందాన్ని పంచుకున్నారు.

# అల్లూరి సీతారామరాజుకు, వంగవీటి రంగాలకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన నివాళి



**విజయవాడ,జూలై 4 (వార్తాప్రభ) :** బెజవాడ బార్ ఆసోసియేషన్ మరియు వి.ఏం.రంగా చారిటీస్ ఆధ్వర్యంలో పేదల పెన్నిధి వంగవీటి మోహన్ రంగా మరియు స్వాతంత్ర పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు ల జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగినవి. స్వాతంత్ర సమరంలో దేశం కోసం పోరాటం చేసి అసువులు బాసిన అల్లూరి సీతారామరాజు, పేదల కోసం తన ప్రాణాల్ని త్యాగం చేసిన సత్యాగ్రాహి, పేదల పెన్నిధి వంగవీటి మోహన రంగా లు చిరస్మణీయులని బెజవాడ బార్ అధ్యక్ష, కార్యదర్శులు కొత్త చంద్రమౌళి,అరిగల శివరాం ప్రసాద్ (రాజ) పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేకు కటింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో సుర బత్తుల మల్లేశ్వర రావు,వి.గురునాధం, సంపర శ్రీనివాస రావు , సిహెచ్. మన్మధ రావు ,పిల్లా రవి ,వి.కిరణ్ , పుప్పాల శ్రీనివాస రావు ,గంధం శ్రీనివాస రావు ,లాం చిన ఇజ్రాయేల్ ,గుండపు రాజేష్, చందు నాగరాజు,కె.ద్వారక రమేష్,కమ్మిల వేణుగోపాలరావు ,పిల్లా రవీంద్ర , కనిశెట్టి వెంకట రంగారావు, కండెల వరప్రసాద్, పులి మధుసూదన్ రావు, ఏకే భాష తదితర సీనియర్ న్యాయవాదులు, యువ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు మరియు గవర్నింగ్ బాడీ సభ్యులు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ నుండి నల్లగండ్ల వెళ్లే రహదారిని పునరుద్ధరించండి

- కాంగ్రెస్ ఇన్చార్జి వి జగదీశ్వర్ గౌడ్ కి వినతి పత్రం అందజేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్





**హైదరాబాద్,జూలై 4 (వార్తాప్రభ) :** శేరి లింగంపల్లి గచ్చిబౌలి డివిజన్, నేతాజీ నగర్ కాలనీ కి అతి సమీపంలో నల్లగండ్ల చెరువు కట్ట మీద నుండి నల్లగండ్ల మెయిన్ రోడ్డు కి గతంలో రహదారి ఉండేది. నల్లగండ్ల చెరువు కట్ట నిర్మాణంలో భాగంగా నేతాజీ నగర్ మరియు నల్లగండ్ల రహదారి పూర్తిగా మూసివేయడం జరుగుతుంది.ఇదే జరిగితే నగరంలో ఉన్న నేతాజీ నగర్ కాలనీ ఎలాంటి రోడ్డు సౌకర్యం లేకుండా పోతుంది.ఈ సందర్భంగా నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ నేతాజీ నగర్ కాలనీ లేఅవుట్ లో చూపించిన విధంగా నేతాజీ నగర్ నల్లగండ్ల రహదారిని పునరుద్ధరించాలని అన్నారు. కాలనీలో ఉన్న బడుగు బలహీన వర్గాల వారు శ్రామికులు కార్మికులు అందరూ ఇదే మార్గాన్ని అనుసరించి తమ పనులను నిర్వహించుకుంటున్నారు. ఇప్పుడు ఈ రహదారిని చెరువు కట్ట నిర్మాణంలో భాగంగా మూసివేస్తే కాలనీ ప్రజలు ఇబ్బందులు పడతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే బీ జగదీశ్వర్ గౌడ్ మరియు చెరువు కట్ట నిర్మిస్తున్న అపర్ణ సరోవర్ యాజమాన్యం వారు మా సమస్యను పరిశీలించి మాకు నేతాజీ నగర్ కాలనీ నుండి నల్లగండ్ల వెళ్లే రహదారిని పునరుద్ధరించాలని ఈ విషయం లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ చొరవ తీసుకోవాలని నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో కే నరసింహ యాదవ్, రవి సింగ్ నాయక్, ఉపాధ్యక్షులు రాయుడు, లక్ష్మారెడ్డి, నరేందర్ గౌడ్, అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# వసుధ ఫౌండేషన్ సహకారం మరువలేనిది

- మంతెన వెంకట రామరాజు సౌజన్యంతో పేదలకు ఆర్థిక సహాయం
- టంగుటూరి శీనయ్య చేతుల మీదుగా ఇప్పటికీ రూ 60 లక్షలకు పైగా పంపిణి
- 10 సంవత్సరాలుగా వసుధ ఫౌండేషన్ సహకారంతో సేవలందిస్తున్న శీనయ్య
- శీనయ్య మీ సేవలు సమాజంలో శాశ్వతమయ్యా ....



**బనగానపల్లె,జూలై 4 (వార్తాప్రభ) :** వసుధ ఫౌండేషన్ సహకారం బనగానపల్లె నియోజకవర్గం పేద ప్రజలు మరువలేరని వసుధ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన వెంకట రామరాజు సహకారంతో గత పది సంవత్సరాలుగా కర్నూలు ఉమ్మడి జిల్లాలలో సమాజానికి సేవలు అందించడం జరుగుతుందని కర్నూల్ ఉమ్మడి జిల్లాల వసుధ ఫౌండేషన్ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగాల నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, వంగల పరమేశ్వర్ రెడ్డి లు పేర్కొన్నారు. గురువారం నాడు పట్టణంలోని స్థానిక టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో వసుధ ఫౌండేషన్ సహకారంతో రూ 58 వేల విలువచేసే చెక్కులను తెలుగుదేశం పార్టీ నాయకులు వంగల పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు వంగల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ సంస్థ పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే టంగుటూరి శీనయ్య సహకారం మరువలేనిదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు భరతుడు మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన వెంకటరామరాజు సమాజ సేవ కోసం ఎంతో సహాయం అందిస్తున్నారని,ఆయన సహకారంతో బనగానపల్లె నియోజకవర్గం లోని ఎంతోమంది పేదలు అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఇంటి దగ్గర ఉన్న వారికి వసుధ ఫౌండేషన్ సౌజన్యంతో ఆర్థిక సాయం అందించడం హర్షించదగ్గ విషయమని, వసుధ ఫౌండేషన్ సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న టీచర్ నాగరాజు, మల్లారెడ్డి, కోడి నాగేష్ బాబు, ల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. వసుధ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన వెంకట రామరాజు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు దేవుడు ఆరోగ్యంతో పాటు అన్ని శక్తులు ఇవ్వాలని టంగుటూరి శీనయ్య దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మీరాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తుల భాస్కర్ రెడ్డి, బత్తుల బాలిరెడ్డి, సీనియర్ న్యాయవాది నాగేంద్రారెడ్డి, ఖాదర్, మీరాపురం గోపాల్ రెడ్డి, యాగంటి పల్లె మల్లేష్ రెడ్డి,తలారి తిరుమలయ్య, ఆటో ఆకుల బాబయ్య, ఆటో దేవుడు, వంకదార ప్రసాద్, సంగు శ్రీనివాస్ రెడ్డి, కాసు జంగం శెట్టి, కటికవానికుంట బాలరాజు యాదవ్, ఆకుల షేక్షావలి, యాగంటి పల్లె దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జన్మ దిన వేడుక



**గన్నవరం,జూలై 4 (వార్తాప్రభ) :** మండల ప్రజా పరిషత్, గన్నవరం కార్యాలయం నందు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించడం జరిగినది. సదరు కార్యక్రమం నందు మం డల పరిషత్ అభివృద్ధి అధికారి ఇ.సత్య కుమార్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జేవీఎస్ఆర్కే ప్రసాద్, సీనియ ర్ అసిస్టెంట్ శ్రీ కె సతీష్, మండల పరిషత్ కార్యా లయ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు మరియు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది హాజరైనారు.


# అల్లూరి సీతారామరాజు కి ఘనంగా నివాళులర్పించిన విజయవాడ క్షత్రియ యువజన సంఘం ప్రతినిధులు



**విజయవాడ,జూలై 4 (వార్తాప్రభ) :** స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా విజయ వాడ బుడమేరు వంతెన వద్ద విజయవాడ క్షత్రియ యువజన సంఘం అధ్యక్షులు తిరుమల రాజు మిదిలేష్ వర్మ అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం సమయంలో ఆయన ఇచ్చిన స్ఫూర్తి నేటికి యువత అందుపుచ్చుకొని ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రాజు కళ్లేపల్లి, రాజేష్ వర్మ, తేజ రుద్రరాజు కూడా పాల్గొని అల్లూరి సీతారామరాజు కి ఘనంగా నివాళులు అర్పించారు.

# నేటి యువతకు వంగవీటి రంగా ఓ రోల్ మోడల్

- వైసీపీ నగర అధ్యక్షులు మల్లాది విష్ణు



**విజయవాడ,జూలై 4 (వార్తాప్రభ) :** నేటి యువతకు వంగవీటి మోహనరంగా ఓ రోల్ మోడల్ అని వైసీపీ నగర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వీఎం రంగా జయంతితో పాటు మల్లాది విష్ణు జన్మదినాన్ని పురస్కరించుకుని వైసీపీ నాయకులు పసుపులేటి యేసు ఆధ్వర్యంలో రాజీవ్ నగర్లోని వృద్ధాశ్రమంలో గురువారం అవ్వాతాతలకు దుప్పట్లు, పండ్లు పంచిపెట్టారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా అని కొనియాడారు. ఆయన కుల మత రాజకీయాలకు అతీతమైన నాయకుడని.. జీవితం అంతా పేదల కోసమే అంకితం చేశారని కీర్తించారు. నేటికి రాష్ట్రంలో ప్రతి ఏడాది ఏదో ఒక చోట ఆయన విగ్రహాలు ఆవిష్కరణ చేస్తూనే ఉన్నారన్నారు. వంగవీటి మోహనరంగా గూర్చి ఎంత తెలుసుకున్నా.. ఇంకా తెలుసుకోవలసింది మిగిలే ఉంటుందని చెప్పారు. ప్రజల గుండెల్లో ఆయన చిరస్మరణీయులని.. రంగా ఆశయాల సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్ రవి, నాగేశ్వరరావు, గోపి, శ్రీను, కమలేష్, రమేష్, వెంకటరెడ్డి, అయ్యప్ప, ఆర్.యేసు, షేక్ ఆలీ, ఎం.జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారమరాజు జయంతి



**విజయవాడ, జూలై 4 (వార్తాప్రభ) :** గవర్నర్ పేట లో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయం నందు అల్లూరి 126 వ జయంతి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమాన్ని గ్రేడ్ 2 గ్రంథ పాలకురాలు జి.ఉమ రాణి పూలమాల వేసి నివాళి అర్పించారు.విద్యార్థులకు , పాఠకులకు అల్లూరి గురించి వివరించారు. అమె మాట్లాడుతూ అల్లూరి 1897 జూలై 4 న జన్మించారు అని, అతను స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక మహెూజ్వల శక్తి అని , స్వాతంత్ర్య చరిత్రలో ఈయన ఒక ప్రత్యేక అధ్యాయం అని పేర్కొన్నారు. సాయుధ పోరాటంతోనే స్వతంత్రం సిద్ధిస్తుంది అని నమ్మి దాని కొరకే తన ప్రాణాలు అర్పించిన మహనీయుడు అని కొనియాడారు.కేవలం 27 సంవత్సరాల వయసులోనే నిరక్షరాస్యులు, అమాయకులు, నిరుపేదలు అయిన అనుచరులతో , చాలా పరిమిత వనరులతో బ్రిటీషు వారిని ఢీకొన్నాడు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని , విద్యార్థులు, గ్రేడ్ 2 గ్రంధపాలకులు జి.ఉమారాణి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బుడమేరును కాపాడే వారే లేరా...?

- మైలవరం వద్ద బుడమేరు వాగులో ఇసుక దోపిడి..!
- జే సి బి పెట్టి బుడమేరు వాగులో గురువారం పట్టపగలే ఇసుక తోడేస్తున్న అక్రమార్కులు
- ట్రాక్టర్ ట్రిక్ రూ.3500 నుంచి రూ. 4000 లు ధర పలుకుతున్న ఇసుక







**మైలవరం,జూలై 4 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, మైలవరం పట్టణంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కూతవేటు దూరంలో బుడమేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా యాథేచ్ఛ గా జరుగుతుంది. గురువారం పట్టపగలే ఇసుక బకాసురులు బుడమేరు వాగు లో జేసిబి పెట్టి ఇసుక తోడి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు.అయినా సంబంధిత శాఖా అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటంలేదు.ఇంత పెద్ద మొత్తంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని తెలిసినా ఇరిగేషన్ ఏఈ, డిఈ, ఈ ఈ లు కానీ, స్థానిక రెవిన్యూ అధికారులు గాని కన్నెత్తి చూడటంలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తు న్నారు. అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల బుడమేరు వాగులో ఇసుక మాయమ వుతుందని, బుడమేరును కాపాడే వారే లేరా.....? అని గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖా అధికారు లు ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి బుడమేరు వాగు ను కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సుమోటో కుల ధ్రువీకరణ పత్రాలు అందజేతకు గ్రీన్ సిగ్నల్

- మండల తాసిల్దార్ సుజాత



**విస్సన్నపేట,జూలై 4 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ, బీసీ సామాజిక వర్గాలకు సంబంధించి గతంలో కుల ధ్రువీకరణ పత్రాలు పొందని 4వేల మందికి మొదటి విడత వచ్చిన జాబితా ప్రకారం సుమోటో కుల ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నట్లు మండల తాసిల్దార్ సుజాత తెలియజేశారు. రూరల్ సర్వీస్ డెలివరీ పాయింట్, ఈ సేవ కేంద్రం, ప్రస్తుతం నడిచే గ్రామ సచివాలయాలు మీ సేవ కేంద్రాలలో కుల ధ్రువీకరణ పత్రాలు పొందని ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాల వారికి నేరుగా కలెక్టరేట్ నుండి ఉచితంగా సుమోటో కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు శాఖా పరంగా అడుగులు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సిబ్బంది వీఆర్వోల సారధ్యంలో ప్రజల వద్దకు వెళ్లి వారి వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు.





ఉంగుటూరు మండలం నందమూరు గ్రామానికి చెందిన అనగాని సురేష్ తండ్రి అనగాని సాంబశివరావు గారు ఇటీవల ఆనారోగ్యంతో మరణించారు వారి పెద్దకర్మ సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళాలు అర్పించి, కుటుంబ సభ్యులను పరమర్శించిన గన్నవరం నియోజకవర్గ శ్యాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు

**–గన్నవరం,జూలై 4 (వార్తాప్రభ) :**

# సౌమ్యుడు డొక్కు రాంబాబుపై కక్ష సాధింపు చర్యలు దారుణం - మాజీ మంత్రి కఠారి ఈశ్వరకుమార్

● బలిపశువులు అవుతున్న బడుగు బలహీన వర్గాలు.. ● ఇదే కొనసాగితే ఊరుకునేది లేదు.. ప్రతి చర్యలు తప్పవ్.. ● టీడీపీ అధినేత చంద్రబాబు.. స్పందించి చర్యలు గైకొనాలి..



**గుడివాడ,జూలై 4 (వార్తాప్రభ) :** శ్రీ వెంకటేశ్వరస్వామి వారీ దేవస్థానం ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్, సౌమ్యుడు డొక్కు రాంబాబు పై కక్ష సాధింపు చర్యలు పాల్పడడం దారుణమని మాజీ మంత్రి కఠారి ఈశ్వరకుమార్ మండిపడ్డారు. స్థానిక భయ్యా వారీ వీధిలోని స్వగృహం లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఈశ్వరకుమార్ మాట్లాడుతూ యాదవ సంఘం అధ్యక్షుడు డొక్కు రాంబాబుకు చెందిన స్వంత స్థలంలో ఏర్పాటు చేసుకున్న వ్యాపార సముదాయాన్ని సమీప వ్యక్తుల సారధ్యంలో విచ్చిన్నం చేయడం దారుణమని ఆరోపించారు. సాక్షుత్తూ పోలీసుల సాక్షిగా పథకం ప్రకారం ఈ ఘటనకు పాల్పడడం శోచనీయం పేర్కొన్నారు. అగ్రకులాల ముఖ్యంగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన కొందరు ప్రత్యక్షంగా.. పరోక్షంగా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారీపై దాడులకు పాల్పడుతున్నారనీ విమర్శించారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన వర్గం వారీ కొందరి వ్యక్తుల చేతుల్లో బడుగు బలహీన వర్గాల వారు సమిధలు అవుతున్నారనీ ఆవేదన వెలిబుచ్చారు. ఈ క్రమంలోనే గుడివాడలో గత కొంత కాలంగా ఇదే జరుగుతుందని, తమ అధిపత్యాన్ని చాటేందుకు సామాజిక వర్గ నాయ కులను పావులుగా కదుపుతున్నారు. ఇది తెలియని అమాయకులు వారీ చేతిలో బలవుతున్నారని, నిన్న నాగవరప్పాడులో జరిగిన దారుణమే ఇందుకు సాక్ష్యం మన్నారు. ప్రజాహితమే తన అభిమతంగా జీవనం సాగించిన డొక్కు రాంబాబుపై ఈ విధంగా ఆరోపణలు చేయడం దురుదృష్టకరమన్నారు. తప్పుకు అవకాశమున్న నిజాయితీగా ముందుకెళ్ళినందుకే ఈ రోజు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. మాజీ మంత్రి కొడాలి నానీకి సన్నిహితుడిగా ఉండడమే అతను చేసిన తప్పా అన్ని ప్రశ్నించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పు జరగలేదు.. దానికి నేనే సాక్షమని కఠారి స్పష్టం చేశారు. కేవలం దురద్దేశ్య పూర్వకంగానే సమీప ప్రత్యర్థి.. తెలుగుదేశానికి చెందిన రాష్ట్రస్థాయి నాయకుడు ఈ దురాగతానికి పాల్పడ్డాడని ఆరోపించారు. ఖండించాల్సిన పాలకులు మాట్లాడక పోవడం శోచనీయమనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకముందు ఈతరహా ఘటనలు జరిగితే ఊరుకునేది లేదని.. సమయంల వచ్చినప్పుడు బడుగు బలహీన వర్గాల తఢాఖ చూపిస్తారని పాలకులు గుర్తుంచు కోవాలన్నారు. ముఖ్యంగా టీడీపీ కి వెన్నుముక బి.సీ.లు అని చెప్పుకునే అధినేత ఈ విషయమై స్పందించాలనీ కఠారి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యాదవ సంఘం అధ్యక్షుడు డొక్కు రాంబాబు, వలివర్తిపాడు మహిళా నాయకురాలు మెరుగుమాల ఝాన్సీ మరియు కొలుసు నాని తదితరులు పాల్గొన్నారు.

# రూ.4.39కోట్ల నిధులతో.. గుడివాడ నియోజకవర్గంలోని గ్రామాల్లో "109" రోడ్లకు మోక్షం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● రోడ్ల నిర్మాణ పనుల ప్రణాళికపై.. పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే రాము
● గుడివాడలోని గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి.. కేంద్ర బడ్జెట్ నుండి నిధులు వచ్చేలా కృషి చేశాం
● గ్రామాల్లోని సమస్యలను ఇప్పటికే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లాను..



**గుడివాడ,జూలై 4 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రోడ్ల సమస్యలపై అధికారులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. ఎమ్మెల్యే రాము సూచనల మేరకు రూపొందించిన నివేదికలను పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఆయనకు తెలియజేశారు. రోడ్ల నిర్మాణానికి వివిధ విభాగాల ద్వారా మంజూరైన నిధుల వివరాలను పంచాయతీరాజ్ శాఖ ఈ.ఈ శ్రీనివాస్ ఎమ్మెల్యే రాముకు వివరించారు. గుడివాడ నియోజకవర్గంలోని గ్రామాల సమస్యలపై ఇప్పటికే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో తాను మాట్లాడానని.. అంతర్గత రహదారులు మరియు గ్రామాలను కలిపే ప్రధాన రహదారుల నిర్మాణానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుండి నిధులు తీసుకొస్తానని అధికారులతో ఎమ్మెల్యే రాము అన్నారు. ఇతర ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ రోడ్ల సమస్య పరిష్కారానికి పంచాయతీరాజ్ అధికారులు కూడా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము సూచించారు. రానున్న కేంద్ర బడ్జెట్ లో గుడివాడ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నిధులు వచ్చేలా తాను అన్ని విధాలుగా కృషి చేశానని ఎమ్మెల్యే రాము అధికారులతో చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో రోడ్ల నిర్మాణాలకు శాఖల వారీగా మంజూరైన నిధుల వివరాలను తెలియజేశారు. జిల్లా పరిషత్ నిధుల నుండి మంజూరైన రూ.2.8 కోట్ల నిధులతో.. గుడివాడ రూరల్ పరిధిలోని 6 రోడ్లు, గుడ్లవల్లేరు మండల పరిధిలోని 34, నందివాడ మండల పరిధిలో 14 రోడ్లు వేస్తున్నామన్నారు. ఎంజిఎన్ఆర్జిఎస్ నిధులు రూ1.8 కోట్ల నిధులతో గుడివాడ రూరల్ మండలంలోని 8, గుడ్లవల్లేరు మండల పరిధిలో 17, నందివాడ మండల పరిధిలో 12 రోడ్లు వేస్తున్నాము ఎమ్మెల్యే రాము చెప్పారు. అదేవిధంగా డిస్టిక్ మైనింగ్ ఫండ్స్ నిధులు రూ.1.23 కోట్లతో గుడ్లవల్లేరు మండలంలో 7 రోడ్లు, నందివాడ మండలంలో 10 రోడ్లు వేస్తున్నామన్నారు. గుడివాడ పట్టణంలో 20 లక్ష ల ఎంపీ నిధులతో ఒక రోడ్డు వేస్తున్నామని మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ శాఖల నుండి మంజూరైన రూ.4.39 కోట్ల నిధులతో 109 రోడ్లను నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే రాము అన్నారు. త్వరలో వచ్చే కేంద్ర బడ్జెట్ ద్వారా కూడా గుడివాడకు నిధులు వచ్చేలా కృషి చేశామని ఎమ్మెల్యే రాము అన్నారు. గుడివాడ అభివృద్ధికి తాను చేస్తున్న కృషిలో.. అధికార యంత్రాంగం తమ సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. పంచాయతీ రాజ్ అధికారులతో జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకుడు పిన్నమనేని బాబ్జి, పంచాయతీరాజ్ శాఖ ఈ.ఈ శ్రీనివాస్, డి.ఈ వెంకటేశ్వరరావు, ఏఈలు సూరిబాబు, రాధాకృష్ణ, పృద్వి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని.. ప్రజా జీవితంలో ముందుకు వెళతాను: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,జూలై 4 (వార్తాప్రభ) :** ప్రజా వేదిక గుడివాడ టిడిపి కార్యాలయం లో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు.. పేదల పెన్నిధి వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం టిడిపి, జనసేన నేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అల్లూరి.. రంగ విగ్రహాలకు పూలమాలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోహార్ అల్లూరి.. జోహార్ వంగవీటి మోహనరంగా అంటూ టిడిపి, జనసేన పార్టీల శ్రేణులు పెద్ద పెట్టున నినాదాలు చేసారు. అల్లూరి, వంగవీటిల జయంతి కేక్ కట్ చేసి.. ఎమ్మెల్యే రాము పార్టీ నేతలకు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ మొక్కవోని ధైర్యంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు పోరాటాలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. అలాగే పేద వర్గాల శ్రేయస్సు కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు వంగవీటి మోహనరంగా అని కొనియాడారు. ప్రధానంగా మన ప్రాంతానికి చెందిన వంగవీటి మోహనరంగా పేదల ఉన్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తి అని ప్రశంసించారు. స్వర్గీయ రంగాను స్ఫూర్తిగా తీసుకొని.. రాజకీయంగా ఆయన అడుగుజాడల్లో నడుస్తాను అంటూ ప్రతిన బూనారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజి చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షుడు దారం నరసింహారావు, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, టిడిపి, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీడ్కో కాలనీలో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నాం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,జూలై 4 (వార్తాప్రభ) :** గుడివాడ పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరం లో టీడ్కో కాలనీలో సమస్యల పరిష్కారానికి.. అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమావేశమయ్యారు. కాలనీలో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి ఉన్న మార్గాలను చెప్పాలని అధికారులను ఎమ్మెల్యే రాము అడిగారు. శాటిలైట్ మ్యాప్ ద్వారా టీడ్కో కాలనీలో మురుగునీరు బయటకు పోయే పలుమార్గాలను.. ఎమ్మెల్యే రాముకి వివరించిన మున్సిపల్ మరియు.. డ్రైనేజీ శాఖల అధికారులు. కనీసం డ్రైనేజీ కూడా నిర్మించకుండా.. ఇన్ని వేల ఇల్లు కట్టడానికి ఎలా అనుమతులు ఇచ్చారంటూ ఆశ్చర్యం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే. టీడ్కో అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే రాము.. గత రివ్యూ సమావేశంలో సూచించిన సమస్యల పరిష్కారానికి ఎంతవరకు చర్యలు తీసుకున్నారని ప్రశ్నించిన ఎమ్మెల్యే. సమీక్ష సమావేశంలో సూచించిన సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు కాంట్రాక్టు సంస్థ సిద్ధంగా ఉందని.. ఎమ్మెల్యే రాముకు తెలిపిన టీడ్కో అధికారులు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ టీడ్కో కాలనీలో మౌలిక వసతులు కల్పించకుండా.. లబ్ధిదారులకు ఫ్లాట్లు అప్పగించడంతో.. ఫ్లాట్ లో నివసిస్తున్న వారు నానా ఇబ్బందులు పడుతున్నారు. సమీపంలోని మురుగునీటి కాలువల ద్వారా.. టీడ్కో కాలనీలోని మురుగునీటి డ్రైన్లను అనుసంధానం చేసి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాం. డ్రైనేజీ సిస్టం లేకుండా అన్ని వేల నిర్మాణాలు ఎలా చేశారో అర్థం కావడం లేదు. వారంలోపు టీడ్కో కాంట్రాక్ట్ సంస్థ మేనేజ్మెంట్ తో సమావేశమై.. త్వరగతిన టీడ్కో కాలనీ నివాసితుల సమస్యలను పరిష్కరిస్తాను. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జి బాలసుబ్రమణ్యం, తాసిల్దార్ రామాంజనేయులు, డి ఈ ప్రవీణ్, మున్సిపల్, రెవెన్యూ, డ్రైనేజీ, మరియు ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాగ చైతన్య, సమంత విడాకులకు చిరంజీవి కారణమా..? బయటపడ్డ అసలు నిజం



వార్తాప్రభ సినిమా..

హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంతల బంధం గురించి అందరికి తెలిసిన విషయమే. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట.. కొన్ని సంవత్సరాలకే విడాకులు తీసుకోవడం జరిగింది. తెలుగు ఇండస్ట్రీలో సమంత -నాగచైతన్య జంట బెస్ట్ పెయిర్‌గా నిలుస్తుందని అందరు భావించారు. కాని వీరి మధ్య విభేదాలు రావడంతో విడాకులు తీసుకుని ఎవరి జీవితాన్ని వారు కొనసాగిస్తున్నారు. అయితే విడాకుల విషయంలో అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి.. సమంతది తప్పంటే.. లేదు నాగచైతన్యదే తప్పని సోషల్ మీడియా వేదికగా యుద్ధం చేశారు.విడాకులపై నాగచైతన్య ఎప్పుడు మాట్లాడింది లేదు. కాని సమంత మాత్రం తన సినిమాల విడుదల సమయంలో పరోక్షంగా విడాకులపై స్పందిస్తూ వస్తున్నారు. అయితే వారిద్దరు తిరిగి కలిస్తే చాలా బాగుంటుందని అభిమానులు కోరుకుంటున్నారు. అయితే వీరి విడాకులపై అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి విమర్శలు చేసుకుంటున్నారు. నాగ చైతన్య మరో అమ్మాయితో రిలేషన్‌లో ఉన్నారనే సమంత విడాకులు తీసుకుందని ఆమె అభిమానులు ఆరోపించగా, నటనకు దూరంగా ఉండాలని నాగ చైతన్య చెప్పినప్పటికీ సమంత వరుస సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతోనే ఆమె నుంచి విడిపోయారని చైతన్య అభిమానులు వాదిస్తున్నారు. విడాకులు తీసుకున్న తరువాత ఇద్దరూ కూడా తమ తమ జీవితాల్లో బిజీగా మారిపోయారు. అయితే వీరి విడాకులకు స్పష్టమైన కారణం ఏంటనేది ఇప్పటి వరకు తెలియరాలేదు. తాజాగా వీరి విడాకులకు సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. సమంత , నాగచైతన్య విడాకులకు మెగాస్టార్ చిరంజీవి కూడా ఓ కారణమనేది ఈ వార్త సారాంశం. అది ఎలాగో ఓసారి చూద్దాం. పెళ్లైన తర్వాత సమంతకు రామ్‌చరణ్ సరసన నటించే అవకాశం వచ్చింది. రంగస్థలం సినిమాలో ఆఫర్ రావడంతో , ఇందులో సమంతను హీరోయిన్‌గా సెలెక్ట్ చేశారు. అయితే సమంతను హీరోయిన్‌గా తీసుకోవాలా వద్దా అని టీం చాలా ఆలోచించిందంట. అక్కినేని ఇంటికి కోడలిగా వెళ్లిందిగా, ఇప్పుడు సినిమాలు చేస్తుందో లేదో అని చిరుతో మాట్లాడగా, ఆయన పెళ్లి అయిపోతేనే, ఆమె ఒక హీరోయిన్ కదా.. క్యారెక్టర్ నచ్చితే చేయమని చెప్పండంటూ చిత్ర యూనిట్‌కు చెప్పారట. ఆ పాత్ర కూడా సమంతకు నచ్చడంతో ఒకే చేసి బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది. దీంతో పెళ్లి తర్వాత సమంత మళ్లీ తన నటనతో మంచి ఫేమ్ సంపాదించాలని, ది ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ వెబ్ సిరీస్ తర్వాత సమంత, నాగ చైతన్యల మధ్య విభేదాలు చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత ఈ జంట విడాకులు తీసుకోవడం జరిగింది. దీంతో సమంత నాగచైతన్యల విడాకులకు పరోక్షంగా చిరు కూడా కారణం అయ్యారనే వాదన తెర మీదకు వచ్చింది.

# నటి వరలక్ష్మీశరత్‌కుమార్ రిసెప్షన్.. పోటెత్తిన తారలు

● ఈ నెల 2న థాయ్‌లాండ్‌లో వివాహం ● హాజరైన రాజకీయ, సినీ ప్రముఖులు ● సందడి చేసిన బాలయ్య, వెంకటేశ్, రోజా, రమ్యకృష్ణ




చెన్నైలో నిన్న జరిగిన కోలీవుడ్ నటి వరలక్ష్మి శరత్‌కుమార్-నికోలయ్ సచ్‌దేవ్ వివాహ రిసెప్షన్‌లో రాజకీయ, సినీ ప్రముఖులు సందడి చేశారు. థాయ్‌లాండ్‌లో ఈ నెల 2న వీరి వివాహం గ్రాండ్‌గా జరగ్గా, చెన్నైలో రిసెప్షన్ ఏర్పాటు చేశారు. రిసెప్షన్‌కు హాజరైన తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ వధూవరులను ఆశీర్వదించారు. ఉదయనిధి స్టాలిన్, పన్నీర్ సెల్వం, దేవా, బాల, సిల్వ, ఆర్బీ చౌదరి, జితన్ రమేశ్, జీవా, దళపతి విజయ్, నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని, తమన్, వెంకటేశ్, రజనీకాంత్, సురేశ్ గోపీ, సుదీప్, రోజా, సెల్వమణి, జాకీష్రాఫ్, ఏఆర్ రహ్మాన్, మణిరత్నం, సిద్ధార్థ్, అట్లీ, ప్రభుదేవా, విజయ్ ఆంథోనీ, అరుణ్ విజయ్, రమ్యకృష్ణ, ఐశ్వర్య రజనీకాంత్, ఖుష్బూ, శోభన, సుహాసిని, మంచు లక్ష్మి తదితరులు రిసెప్షన్‌కు హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# వంగవీటి వ్యక్తి కాదు....శక్తి - వసంత

● మైలవరం టౌన్ లో వైభవంగా వంగవీటి 77వ జయంతి వేడుకలు
● వంగవీటి రాధా తో కలిసి రంగా కు నివాళులర్పించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్







**మైలవరం,జూలై 4 (వార్తాప్రభ) :** వంగవీటి మోహనరంగా వ్యక్తి కాదనీ, ఒక శక్తి అని మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు.మైలవరం పట్టణంలో దివంగత నేత వంగవీటి మోహనరంగా 77వ జయంతి వేడుకలు రంగా-రాధా మిత్రమండలి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా దివంగత నేత వంగవీటి మోహన రంగా విగ్రహానికి ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వంగవీటి మోహనరంగా తనయులు, టీడీపీ నాయకులు వంగవీటి రాధాకృష్ణ తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రముఖ సంఘ సేవకురాలు మదర్ థెరిసా విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా మైలవరం శివార్లలోని గుర్రాజుపాలెం క్రాస్ రోడ్ నుంచి మైలవరం పట్టణంలోని నడిబొడ్డున ఉన్న రంగా విగ్రహం వరకు జనసేన, తెదేపా శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా పేదల కోసం ఎన్నో త్యాగాలు చేశారని, ఆయన సిద్ధాంతాలను అనుసరించడ మే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.రంగా అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను సాధిస్తామని స్పష్టం చేశారు.దివంగత నేత రంగా కేవలం విజయవాడ కు చెందిన వ్యక్తిగానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అందరి అభిమానం పొందిన నేతగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు ముఖ్యంగా రంగా విగ్రహం మైలవరంలో నెలకొల్పేందుకు తనకు అవకాశం కల్పించిన కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.అలాగే స్వాతంత్రోద్య మంలో అశువులు బాసిన పోరాట యోధులు అల్లూరి సీతారామ రాజు జయంతి కూడా నేడే అని ఈ సందర్భంగా అల్లూరి కి నివాళులర్పించి, ఆయన పోరాటాలను స్మరించుకున్నారు వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతూ మనమంతా కలిసిమెలిసి అన్నదమ్ముల్లా ఐకమత్యం గా పేద ప్రజలకు సేవలు అందించాలని పిలుపునిచ్చారు.రంగా కేవలం ఒక సామాజికవర్గానికి చెందిన నేత మాత్రమే కాదని, బడుగు బలహీన వర్గాల వెన్నంటి నిలిచి వారికి అండగా నిలిచారని వంగవీటి రాధా తెలిపారు. రంగా జయంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅక్కల రామ్మోహన రావు(గాంధీ), బీజేపీ నియోజవర్గ ఇంచార్జ్ నూతులపాటి బాల కోటేశ్వర రావు(బాల), బొప్పన భవకుమార్, ఎన్డీఏ కూటమి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కమ్యూనిటీ భవనంలో గురువారం ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ అధ్యక్షతన జరుగుతున్న మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం. ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి తహశీల్దార్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది హాజరయ్యా రు.

-జి.కొండూరు,జూలై 4 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ సెక్రటరీ పదవి విరమణ



**కంకిపాడు జూలై 4 (వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని ఉప్పులూరు గ్రామం కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ సెక్రటరీగా గత 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న గొరిపత్తి ఏడుకొండల వెంకటరమణ పదవి విరమణ కార్యక్రమాన్ని గురువారం బ్యాంకు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లాం సోనియా, సొసైటీ ప్రెసిడెంట్ అనే ధనయ్య, టిడిపి నాయకులు కొండవీటి శివయ్య, నెర్సు సతీష్,సంజీవరావు, రాజా, సాంబశివరావు, వీరస్వామి సెక్రటరీని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా వారి మాట్లాడుతూ అంకితభావంతో పని చేసే ప్రతి ఉద్యోగి ప్రజల హృదయాల్లో నిలుస్తారని పేర్కొన్నారు.

# చెన్నూరులో రంగా జయంతి వేడుకలు



**పెడన జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వంగవీటి మోహనరంగా జీవించి ఉన్నంతకాలం ప్రజల కోసమే బ్రతికారని జడ్పీటీసీ అర్జా వెంకట నగేష్ అన్నారు. మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో రంగా జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. అన్ని కులాలకు ఆయన నాయకుడని అన్నారు. రంగా ఆశయాల సాధన కోసం కలిసికట్టుగా ముందుకు నడుద్దామని చెప్పారు. ఈ సందర్భంగా నగేష్ తో పాటు మండల టిడిపి అధ్యక్షుడు శలపాటి వీరప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ లను స్థానిక నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యర్రం శెట్టి దేవేంద్ర ప్రసాద్ పంద్రాజు లక్ష్మణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మానవత ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి



**హనుమాన్ జంక్షన్, జూలై 4(వార్తా ప్రభ)**భరతమాత ముద్దుబిడ్డ, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు గురువారం ఉదయం హనుమాన్ జంక్షన్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు పర్యవేక్షణలో మానవత కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఆయన పోరాట పటిమను స్మరించుకున్నారు. అలాగే విజయవాడ కు చెందిన జి. బాబురావు జ్ఞాపకార్థం బార్య యామిని, కుమారుడు గోపి ఆశాజ్యోతి దివ్యాంగుల కోసం 5,000 వేల రూపాయలు మానవత సభ్యులు కొట్నాని రామచంద్రరావు ద్వారా అందజేశారు. అలాగే చలమలశెట్టి మంగతాయారు జన్మదినం సందర్భంగా ఆమె భర్త వేంకటేశ్వరరావు ఆదిత్య మూగ చెవిటి పాటశాల నిర్వహణకు 2,500 రూపాయలు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో మానవత సభ్యులు పాల్గొన్నారు.

# అభిమానుల మధ్య వైభవంగా జరిగిన చైర్మన్ చలసాని జన్మదిన వేడుకలు

**హనుమాన్ జంక్షన్, జూలై 4(వార్తాప్రభ)** కృష్ణా మిల్క్ యూనియన్ ( విజయా డెయిరీ ) చైర్మన్ చలసాని ఆంజనేయులు జన్మదినం గురువారం ఉదయం వీరవల్లి కామధేను ఫ్యాక్టరీలో వైభవంగా అభిమానులు విజయా డెయిరీ ఉద్యోగులు, సిబ్బంది మధ్య జరిగింది. కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు, పుష్ప గుచ్ఛాలు అందించి నూతన శాలువాలతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయా డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు, పాలక వర్గ సభ్యులు , ట్రస్ట్ బోర్డ్ సభ్యులు , పాల ఉత్పత్తి దారులు , మేనేజర్లు , సూపర్ వైజర్ లు , సిబ్బంది , పాత్రికేయ మిత్రులు , పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు . కాగా చైర్మన్ చలసాని ఆంజనేయులు జన్మదినం సందర్భంగా హనుమాన్ జంక్షన్ లోని ఆశాజ్యోతి దివ్యాంగుల కోసం చలసాని అభిమానులు ఉ దయం అల్పాహారం ఏర్పాటు చేశారు.




# రంగా ఆశయ సాధనకు కృషి చేద్దాం

■ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ■ ఘనంగా రంగా జయంతి వేడుకలు






**ఇబ్రహీంపట్నం జూలై 04(వార్తా ప్రభ ప్రతినిధి):–** పేదప్రజల. సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత నేత వంగవీటి మోహనరంగా అని, ఆయన చూపిన బాటలో పయనిస్తూ దివంగత రంగా ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు.కొండపల్లి మున్సిపాలిటీలో దివంగత నేత వంగవీటి మోహనరంగా గారి 77వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ తో పాటు, వంగవీటి రంగా కుమారుడు, వంగవీటి రాధాకృష్ణ బి కాలనీలోని వంగవీటి మోహనరంగా గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ముందుగా కొండపల్లి బి కాలనీ బస్టాప్ నుంచి రైల్వే స్టేషను వరకు రంగా అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు.జోహార్ వంగవీటి వోహన్ రంగా అంటూ ప్రజలు నినాదించారు. అనంతరం కొండపల్లి రైల్వేస్టేషన్ సెంటర్లో జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కేకులను కట్ చేశారు. రైల్వేస్టేషన్ సెంటర్లో రంగా విగ్రహానికి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తెలుగు వారందరి గుండెల్లో గూడు కట్టుకున్న మహోన్నత నేత వంగవీటి మోహన్రంగా అని అన్నారు. పేదల పక్షాన నిలబడి ఆయన అనుసరించిన విధానాలే ఆయన్ని అందరి మనిషిగా తీర్చిదిద్దాయన్నారు. తాము కూడా ఆయన బాటలోనే పయనిస్తూ పేదలకు సేవలను అందిస్తామన్నారు.వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో అందరం ఐకమత్యంగా కలసి మెలసి ఏ విధంగా పని చేశామో అదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కూడా పని చేస్తూ పేదలకు సేవలను అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన మైలవరం నియోజకవర్గ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల),ఎన్డీఏ మహాకూటమి నాయకులు, బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మూలపాడులో రెండు ఇటుక బట్టీలు సీజ్

– నాలుగు రోజుల క్రితం బట్టీల నిర్వహకులకు రెవెన్యూ అధికారుల నోటీసులు

– పరిశీలించిన మైనింగ్ అండ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు



**ఇబ్రహీంపట్నం, జూలై 4 (వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల పరిధిలోని మూలపాడు ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్వహిస్తున్న రెండు ఇటుక బట్టీలను గురువారం మైనింగ్ మరియు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సీజ్ చేశారు. మూలపాడులోని కృష్ణా నది పరీవాహక ప్రాంతం సర్వే నెంబర్ 209 ప్రభుత్వ భూమిలో వైసిపి నాయకుడు గొట్టుముక్కల పోతురాజు ఎన్నో ఏళ్ల నుంచి ఇటుక అక్రమ బట్టి నిర్వహిస్తున్నట్లు గ్రామస్తుడు గొట్టుముక్కల వెంకయ్య తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు. అలాగే కొటికలపూడి పరిధిలో ఆది ఆంధ్రా ఫీల్డ్ లేబర్ కో – ఆపరేటివ్ సొసైటీ పేరుతో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 121లో మరో వైసీపీ నాయకుడు గరికపాటి రాంబాబు ఎన్నో ఏళ్ల నుంచి ఇటుక అక్రమ బట్టీ నిర్వహిస్తున్నాడని జెట్టి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు సర్వే చేసి ఇటుక బట్టీలు ప్రభుత్వ భూములు ఉన్నట్లు గుర్తించారు బట్టి నిర్వాహకులకు నాలుగు రోజుల క్రితం నోటీసులు జారీ చేశారు. గురువారం మైనింగ్ మరియు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు రెండు ఇటుక బట్టీలను పరిశీలించి సీజ్ చేశారు. మైనింగ్ అధికారి సోమశేఖర్, కాలుష్య నియంత్రణ మండలి అధికారి ఎస్.విజయ సారథి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ గోపి, సిబ్బంది ఉన్నారు.

# సమన్వయంతో మండల అభివృద్ధికి పాటుపడదాం - ఇబ్రహీంపట్నం ఎంపీపీ




**ఇబ్రహీంపట్నం, జూలై 4 (వార్తా ప్రభ ప్రతినిధి):–** అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మండల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న అన్నారు. ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మండల కార్యాలయంలో జరిగింది. సమావేశంలో పలు శాఖల అధికారులు నివేదికలను సమర్పించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. వివిధ శాఖల అధికారులు సమావేశానికి గైర్హాజరై కింది స్థాయి అధికారులను పంపడంతో ఎంపీడీవో పి.ఉమాదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. కింది స్థాయి అధికారులను పంపే ఆయా శాఖల అధికారులపై ఉన్నతాధికారులకు రిపోర్టు చేయనున్నట్లు హెచ్చరించారు. ఆరోగ్య, గృహనిర్మాణ, ఆర్ డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బీ, విద్యా తదితర శాఖల అధికారులు మాట్లాడుతుండగా ఎంపీడీవో క్లాస్ తీసుకున్నారు. అవగాహన సదస్సు కాదని, గత సమావేశం నుంచి ఈ సమావేశం వరకు పరిష్కరించిన సమస్యలు, ఆయా శాఖలు సాధించిన ప్రగతిని వివరించాలని సూచించారు. సమావేశానికి కచ్చితంగా ఆయా శాఖల నివేదికలతో రావాలని సూచించారు. గ్రామాల్లో రోడ్లు, డ్రెయినేజీ, పారిశుధ్యం, వీధి దీపాలకు పంచాయతీ నిధులతో అభివృద్ధి చేసుకోవాలన్నారు. పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాలు, ఇతర కార్యాలయాల అభివృద్ధికి మండల పరిషత్ నిధులు కేటాయిస్తామన్నారు. మండల పరిషత్ లో తీర్మానం లేకుండా గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు మండల నిధులు విడుదల చేయడం సాధ్యం కాదన్నారు. గ్రామ పంచాయతీలు ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. పలు గ్రామాల సభ్యులు సమస్యలను అధికారులకు వివరించారు. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రంగా జయంతి సందర్భంగా దివ్యాంగులకు అన్నదానం



**ఇబ్రహీంపట్నం జూలై 04 (వార్తా ప్రభ ప్రతినిధి):–** వంగవీటి మోహనరంగా 77వ జయంతిని గుడ్ సమరిటన్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు చిట్టేలు కోటేశ్వరరావు – చిట్టేలు హరీష్ వారి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాధా– రంగా మిత్రమండలి మరియు జనసేన సీనియర్ నాయకులు డి. నాగబాబు మరియు ట్రస్ట్ వ్యవస్థాపకుల చేతులమీదుగా మానసిక మరియు శారీరక వికలాంగ బాల బాలికలకు నిత్యావసర సరుకులు అందచేశారు. ఈ సందర్భంగా చిట్టేలు కోటేశ్వరరావు – చిట్టేలు హరీష్ మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా పేదల కోసం ఎన్నో త్యాగాలు చేశారని, ఆయన సిద్ధాంతాలను అనుసరించడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. రంగా గారి అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను సాధిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చిట్టేలు శ్రీనివాసరావు, వై . ప్రవీణ్, సాంబ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి మరియు బ్రాహ్మణపల్లిలలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు... **హైదరాబాద్ /ఎల్బీనగర్ (వార్తప్రభ)**

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి వేడుకలు



**అవనిగడ్డ,జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లా అవనిగడ్డ లో మాజీ ముఖ్యమంత్రి కొణిజెటి రోశయ్య జయంతి వేడుకలు జిల్లా కోశాధికారి ఘంటసాల కన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ రవికుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, మాజీ ముఖ్యమంత్రి రోశయ్య అంచెలంచెలుగా ఎదిగిన తీరు క్రమశిక్షణ తో తుది శ్వాస వరకు రాజకీయ రంగంలో ముందుకు సాగిన విధానం గురించి ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి కన్నయ్య వివరించారు. తొలుత రవికుమార్ కు ఘన స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు కు ఘన నివాళులు



**విస్సన్నపేట జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన విప్లవ జ్యోతి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు మన దేశ స్వాతంత్రం కోసం ఆయన చేసిన త్యాగం మరపురాని మధురమైన మరువలేని మహోన్నతమైనదని భారతీయ జనతా పార్టీ తిరువూరు నియోజకవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్ర రావు అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షురాలు టీ సుమ, మాజీ బిజెపి కృష్ణాజిల్లా మహిళ అధ్యక్షురాలు జి సత్యవాణి వీరభద్రరావు ఎస్సీ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ పులపాక బాబు ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు లాము కొండలరావు , ఎస్ సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు టి శంకర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పిల్లి ఎలమందరావు మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు గాలి షాహెద్ మండల ఓబీసీ అధ్యక్షులు సర్వేశ్వరరావు ఆడెపు ఆకుల లావణ్య మాచినేని ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి పులిబిడ్డ అల్లూరి జయంతి వేడుకలు



**కృత్తివెన్ను జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** :మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీపురంలో ఆయన చిత్ర పటానికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏసుపాదం మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని, మన్యం వాసులకు గెరిల్లా యుద్ధ విద్యలోని మెళుకువలను నేర్పించి గొప్ప పోరాట యోధులుగా, యుద్ధ వీరులుగా, దేశభక్తులుగా, చివరికి దేశం కోసం ప్రాణాలర్పించే త్యాగధనులుగా మన్యం వాసులను ఆయన తీర్చిదిద్దిన వైనం, బ్రిటిష్ వారి ఫిరంగులకు,తుపాకీల తూటాలకు తల వొగ్గకుండా ఎదురు నిలిచేటి దమ్మున్న, ధైర్యం ఉన్న వీరాధివీరులను తయారు చేసిన ఘనత ఆయనదని,మొక్కవోని దేశభక్తికి, శత్రువులకు వెన్నుచూపని పోరాట పటిమకు ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు,విజయ్ కుమార్ రాజ్యలక్ష్మి,యేసు బాబు, రాజ్య లక్ష్మి,మురళీ కృష్ణ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏడు మండలాలు , సీలేరు ప్రాజెక్టును తెలంగాణకు తిరిగి ఇవ్వాలి

■ భద్రాచలంలో సమీప గ్రామ పంచాయతీలను విలీనం చేయాలి ■ తెలంగాణ, ఏపీ సీఎంలు, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలి ■ ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధుల ప్రత్యేక కృషికి అభినందనలు ■ జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఉప్పతల రామారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మారెల్లి విజయ్ కుమార్

**భద్రాద్రి కొత్తగూడెం జులై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో విలీనమైన ఏడు మండలాలను తక్షణమే తెలంగాణలో కలపాలని, భద్రాచలం పట్టణ పరిసర గ్రామాలైన ఎటపాక, గుండాల, పురుషోత్తమపట్నం, కన్నాయిగూడెం, పిచుకలపాడు గ్రామపంచాయతీలను భద్రాచలంలో కలపడానికి తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు చొరవ తీసుకొని ఇక్కడి ప్రజల కష్టసుఖాలకు న్యాయం చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఉ ప్పతల రామారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మారెల్లి విజయకుమార్ ఒక ప్రకటనలో ఇరు రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. తెలంగాణ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు అభ్యంతరం చెప్పకుండా ఏడు మండలాలతో పాటు లోయర్ సీలేరు పవర్ ప్రాజెక్టును తెలంగాణకు చెందేలా కృషి చేయాలని ఇందుకోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు.